వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 27, ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## అవినీతి కార్యదర్శుల పై వేటు..



2 లో..

మరణించిన వారి పించన్లు డ్రా..

కార్యదర్శితో పోస్టల్ బిపిఎం కుమ్మక్కు..

లంచాలు తీసుకున్నట్లు పలు ఆరోపణలు...

వెలుగులోకి రాని కార్యదర్శులు బాగోతాలు మరెన్నో...

జిల్లాలో కొందరు కార్యదర్శుల అక్రమాలు అనేకం...

దందాలో పెద్దాయనకి ఉందా వాటా...

అందుకే కార్యదర్శులు పట్టారా అక్రమాల బాట...

ప్రభాత వార్త, వెంకటాపూర్(రామప్ప):
జిల్లాలో పంచాయతీ వ్యవస్థలో విధుల నిర్వహణ నిర్లక్ష్యానికి, అవినీతి అక్రమాలకు..





2 లో..

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సర్వం సిద్ధం

- 154 ఎకరాల్లో సభా వేదిక..!
- 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ ఏర్పాట్లు
- 500 మంది కూర్చునేలా ప్రధాన వేదిక
- 1,059 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు
- 10 లక్షల వాటర్ బాటిళ్లు
- 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు
- వివిధ రూట్లలో 6 అంబులెన్స్‌లు
- పరిసరాల్లో 12 వైద్య శిబిరాలు
- 1,200 తాత్కాలిక మరుగు దొడ్లు
- పార్కింగ్ నిర్వహణకు 2,000 మంది వాలంటీర్లు

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:
బీఆర్ఎస్ రజతోత్సవానికి పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పార్టీ ఏర్పడి పాతికేళ్ల పడిలోకి అడుగు పెడుతుండటంతో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాలతో ఉమ్మడి మెదక్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు జంక్షన్‌గా ఉన్న ఎల్కతుర్తిని సభ నిర్వహణకు ఎంపిక చేసి, జన సమీకరణపై ఫోకస్ పెట్టారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితల సతీశ్ కుమార్ ఆధ్వర్యంలో పార్కింగ్ ఏర్పాట్లతో పాటు సభా వేదికను ముస్తాబు చేశారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ కు దక్కని ప్రాధాన్యత



2లో..

మీడియా పాయింట్ ప్లెక్సీ నుండి ప్రతి ప్లెక్సీలో హరీష్ రావు ఫోటో మాయం.
హరీష్ ను కావాలనే పక్కకు పెడుతున్నారని సోషల్ మీడియాలో వైరల్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :
బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు జరిగే రజతోత్సవ సభ కు హరీష్ రావుకు పార్టీ ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది గత వారం రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గత నెల రోజుల నుంచి ఎంతో అట్టహాసంగా హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి లో భారీ బహిరంగ సభ..













# అవినీతి కార్యదర్శుల పై వేటు...





మొదటిపేజీ తరువాయి

నిదర్శనంగా నిలుస్తున్న ఘటనలు కొన్ని రోజులుగా ములుగు జిల్లాలోని పలు గ్రామపంచాయతీలో దర్శనమిస్తున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం పర్యవేక్షణ లోపం కారణంగానే గ్రామపంచాయతీ వ్యవస్థ దారి తప్పిందని ఆరోపణలు ఉన్నాయి. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఓ గ్రామంలో ఓ వ్యక్తి చనిపోయి.. సంవత్సరం దాటుతోంది. అయినా సరే మరణించిన వారి పేరు మీద పింఛన్ మాత్రం నెలనెలా డ్రా అవుతోంది. ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంతకీ ఎవరు డ్రా చేస్తున్నారని ఆరా తీస్తే.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పంచాయతీ కార్యదర్శి పోస్టల్ బిపిఎంతో కక్కుర్తి పడ్డట్టు అసలు విషయం తెలిసి.. అందరూ షాక్ అయ్యారు. ఈ ఘటన.. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో చోటుచేసుకుంది.

### అవినీతి కార్యదర్శి చేతివాటం..

వెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి దామోదర్ మరియు రామంజపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లు ప్రజలకు ఏ రకమైన అనుమతులు ఇవ్వాలన్న చెయ్యి తడిపితే తప్ప పని అయ్యేదే కాదు. గ్రామస్తుల అవకాశాన్ని ఆసరా చేసుకుని సొమ్ము లూటీ చేస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పని తీరుపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలో మరణించిన వారి పింఛను గత సంవత్సరం నుంచి డబ్బులను డ్రా చేస్తుండటంతో కార్యదర్శి చేతివాటం బయటపడింది. ఎలాంటి అనుమతులు ఇవ్వాలన్న చేయి తడిపితే పని అయ్యేది. అలాంటి కార్యదర్శి గ్రామంలో మరణించిన వారి పింఛన్లను దోచేస్తుండటంతో కార్యదర్శిపై పలు ఆరోపణలు చేయగా జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ఇద్దరు అవినీతి తిమింగలాలను సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సస్పెండ్ తో కార్యదర్శి అవినీతి భాగోతం ఒక్కొక్కటిగా బయటకు వస్తోంది..



కార్యదర్శి శ్రీనివాస్,
రామంజాపూర్
గ్రామపంచాయతీ.



కార్యదర్శి
దామోదర్, వెంకటాపూర్
గ్రామ పంచాయతీ

### పోస్టల్ శాఖ బిపిఎం కుమ్మక్కు..?

గత కొన్ని నెలలుగా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో మరణించిన వారి పింఛన్లను మింగుతున్నాడు. పోస్టల్ శాఖ బిపిఎం తో కుమ్మకై డబ్బులు కాజేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పోస్టల్ శాఖ బిపిఎం తో కలిసి వేలి ముద్ర వేసి సంవత్సరం పాటు దోచుకున్నాడు. ఎవరికి తెలీకుండా సంవత్సరం నుంచి డబ్బులు కాజేస్తుండటంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది. మరణించిన వారి పింఛన్ కాజేసిన వాడు ఇంకా ఎన్ని లంచాలు తీసుకొని ఉంటాడో అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

### అవినీతి పాల్పడితే ఉపేక్షించేది లేదు..
### ఎంపిడిఓ మూడ్ రాజు.

మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎవరైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించేది లేదు. పంచాయతీ కార్యదర్శులపై ఎలాంటి ఆరోపణలు ఉన్న ప్రజలు పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ కు దక్కని ప్రాధాన్యత

ఏర్పాట్లను ప్రతిష్టత్మంగా చేపడుతున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి పార్టీలో నంబర్ 2 పొజిషన్ లో ఉన్న హరీష్ రావును పక్కకు పెడుతున్నారని బహిరంగ సభ ఏర్పాట్లలో హరీష్ రావుకు ప్రాధాన్యత దక్కడం లేదని గత వారం రోజులుగా ప్రతిపక్ష నాయకులతో పాటు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ గా మారుతున్నాయి.. బిఆర్ఎస్ శ్రేణులు ఈ వార్తలను కొట్టి పారేస్తున్న జరుగుతున్న కొన్ని సంఘటనలు చూస్తే ఆ వార్తలు నిజమే అనిపిస్తున్నాయి..

### మీడియా పాయింట్ మొదలుకుని ప్రతి ఫ్లెక్సీ లోనూ హరీష్ రావు ఫోటో మాయం..

2001లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటినుండి నేటి వరకు దాదాపు 25 సంవత్సరాలు పార్టీ అధినేత కేసిఆర్ తో కలిసి నడిచి 14 సంవత్సరాల ఉద్యమం మరో పది సంవత్సరాలు తెలంగాణలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీకి ప్రతి ఎన్నికల్లో ట్రబుల్ షూటర్ గా పేరు తెచ్చుకున్న హరీష్ రావు గత 16 నెలలుగా పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా అటు అసెంబ్లీ లోను ఇటు ప్రజాక్షేత్రంలోనూ అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్న హరీష్ రావుకు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ సభకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్పష్టంగా అర్థమవుతుంది... ప్రధానంగా సభ వేదిక దగ్గర ఏర్పాటుచేసిన మీడియా పాయింట్ వెనకాల ఉన్న ఫ్లెక్సీలో కేవలం కెసిఆర్, కేటీఆర్ ఫోటో మాత్రమే ఉంది.. అలాగే 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ వేదిక ముందు ఏర్పాటుచేసిన సిల్వర్ జూబ్లీ కటౌట్ దగ్గర కూడా కేసీఆర్ కేటీఆర్ ఫోటో మాత్రమే ఉంది అలాగే ఎంతో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణం చుట్టూ పెద్ద పెద్ద కటౌట్లు కూడా కేసీఆర్ కేటీఆర్ నిలువెత్తు ఫోటోలు మాత్రమే దర్శనమిస్తున్నాయి..

### నిరుత్సాహంగా హరీష్ రావు వరంగల్ పర్యటన..

శనివారం వరంగల్ పర్యటనలో కూడా హరీష్ రావు ముభావంగానే కనిపించాడు. ఉదయం 10 గంటలకు వరంగల్ చేరుకున్న హరీష్ రావు హనుమకొండలో ఒక ప్రైవేటు ఫంక్షన్ కి హాజరై సభ వేదిక వద్దకు చాలా ఆలస్యంగా చేరుకున్నారు. వేదిక దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కూడా జిల్లా బిఆర్ఎస్ నాయకులతో అంటీ ముట్టనట్లే ఉన్నారు..

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి

పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 లక్షల మందికిపైగా జనాలను తరలించేందుకు గులాబీ నేతలంతా ప్లాన్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి జనాలను తరలించేందుకు టీజీఎస్ఆర్టీసీ నుంచి 3 వేలకు పైగా బస్సులకు పర్మిషన్ కూడా తీసుకున్నారు. వాటితో పాటు ఇతర బస్సులు, కార్లు, లారీలు, డీసీఎంలు అన్ని కలిపి 20 వేలకుపైగా వెహికిల్స్ వస్తాయని అంచనా వేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా వివిధ వైపులా నుంచి వచ్చే జనాలు, వాహనాల కోసం ఎల్కతుర్తి, చింతలపల్లి శివారులో దాదాపు 1250 ఎకరాలను సేకరించారు. అందులో సుమారు 154 ఎకరాల్లో సభా వేదికను ఏర్పాటు చేశారు. మిగతా వెయ్యికిపైగా ఎకరాలను పార్కింగ్ అవసరాల కోసం కేటాయించారు. ఈ మేరకు ఐదు జోన్లలో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

### 2 వేల మంది వలంటీర్లు

రజతోత్సవ బహిరంగ సభకు ఐదు చోట్లా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయగా, వాహనాల మళ్లింపు, ఇతర సేవల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 2 వేల మందికిపైగా వలంటీర్లను అందుబాటులో ఉంచారు. ఈ మేరకు వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ ఇచ్చి వెహికిల్స్ మళ్లింపుతో పాటు జనాలకు అవసరమైన సేవలందించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే వారందరికీ ట్రైనింగ్ కూడా ఇచ్చినట్లు బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

### 200 జనరేటర్లు..

ఎల్కతుర్తి వద్ద దాదాపు 1,250 ఎకరాల్లో సభ నిర్వహించనుండగా.. సభా ప్రాంగణంలో 300కుపైగా లైటింగ్ స్టాండ్స్ ఏర్పాటు చేశారు. వాటికి విద్యుత్తు సరఫరా అందించేందుకు 200కుపైగా జనరేటర్లు పెడుతున్నట్లు పార్టీ నేతలు తెలిపారు. ఇదిలాఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చే కరెంట్ పై తమకు నమ్మకం లేదని, అందుకే 200కుపైగా జనరేటర్లు ఏర్పాటు చేసినట్లు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా వ్యాఖ్యానించడం గమనార్హం.



### వైద్య సేవల కోసం బృందాలు

సభకు 10 లక్షల మంది వరకు వస్తారని పార్టీ అంచనా వేస్తుండగా, ఎండల నేపథ్యంలో అక్కడ వందకు పైగా వైద్య బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. అంతేగాకుండా ఎమర్జెన్సీ సేవల కోసం 15 అంబులెన్సులు, 10 లక్షల వాటర్ బాటిల్స్, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో పెడుతున్నారు. అంతేగాకుండా ఎక్కడికక్కడ తాత్కాలిక టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేశారు.



రజతోత్సవ సభ నిర్వహణకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, పార్టీ నేతలు జన సమీకరణపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే జిల్లాలు, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్చార్జులను నియమించి, కార్యకర్తలతో సమావేశాలు కూడా నిర్వహించారు. ఇప్పటికే దూర ప్రాంతాల నుంచి ప్రభ బండ్లతో పాటు పాదయాత్రలతో పార్టీ కార్యకర్తలు ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి బయలుదేరారు. ఇవాళ (27వ తేదీ) సాయంత్రం వరకు సభ ప్రారంభం కానుండగా, సాయంత్రం 4 గంటలలోగా కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలని పార్టీ నేతలు సూచిస్తున్నారు.

### సభకు ఆటో కార్మికుల 10 లక్షల విరాళం...

ఆటో కార్మికుల పొట్టకొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభకు ఆటో ర్యాలీని నిర్వహించిన ఆటో కార్మికులు స్వచ్ఛందంగా తరలిన 800 ఆటోలు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఎల్కతుర్తి సభకు వరకు వెళ్లిన ఆటోలు ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేసింది. సంవత్సరానికి ఆటో కార్మికులకు 12000 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి... కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడేలా చేశాయి.

ఆటో కార్మికుల జీవోనోపాధి కరువై... వందలాది మంది ఆటో డ్రైవర్లు ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్నారు కేసీఆర్ గారి హయాంలో ఆటో కార్మికులకు టాక్స్ రద్దు చేయడం జరిగింది ఆటో కార్మికులకు రుణాలు అందించడం జరిగింది ఆటో కార్మికులకు లైసెన్స్‌లు ఇవ్వడం, కార్మిక శాఖ ద్వారా లబ్ధి జరిగేలా చూశాం హనుమకొండ జిల్లాలో ఆటో కార్మికుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది ఆటో కార్మికుల ను బలోపేతం చేసేందుకు సహకార సంఘాన్ని సైతం ఏర్పాటు చేశాం కరోనా సమయంలో చనిపోయిన ఆటో కార్మికులకు నగదు సాయం అందించడం జరిగింది రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా 800 ఆటో కార్మికులు తరలి వస్తున్నారు ఇప్పటికే 100116 సభకు విరాళం అందించారు.

కాగా పార్టీ కార్యాలయం నుంచి ఆటోలు ఎల్కతుర్తి వరకు వెళ్లాయి... ఆటోలో దాస్యం వినయ్ భాస్కర్ గారు ప్రయాణించారు. కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘాల నాయకులు రవీందర్ రెడ్డి, సంజీవ్, అనిల్ కుమార్, శ్రీధర్ రెడ్డి, కుమార్, బాలు, జయరాం, స్వామి, సంజీవ్, బాబు, రమేష్, రవీందర్, రాజేందర్, గణేష్, సంతోష్, నాగరాజు, శరత్, సమీర్, సుదర్శన్, రవి, కిట్టు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

### బి. ఆర్. ఎస్ రజతోత్సవ మహా సభకు భారీగా పోలీస్ బందోబస్తు

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించబడే బి. ఆర్. ఎస్ రజతోత్సవ మహా సభకు భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది .1100 మందికి పైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఇద్దరు డీసీపీలు, ఇద్దరు అదనపు డిసీపీలు, 8మంది ఏసీపీలు, 28మంది ఇన్స్ స్పెక్టర్లు /ఆర్. ఐలు, 66 ఎస్. ఐలు, 137 ఏ. ఎస్. ఐ ల్య/ హెడ్ కానిస్టేబుళ్ళు, 511కానిస్టేబుళ్ళు, 200 హోంగార్డ్స్ తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు

### రజతోత్సవ సభ ఏర్పాట్లు పూర్తి..

రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రజతోత్సవ సభకు తరలిరానున్నారు.

స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. రజతోత్సవ సభకు అనేక మార్గాల్లో, అనేక వాహనాల ద్వారా వస్తున్నారు సూర్యాపేట నియోజకవర్గం నుంచి మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి నాయకత్వంలో రైతులు ఎండ్ల బండ్ల ద్వారా సభాస్థలికి రెండు రోజుల క్రితం బయలు దేరగా... నేడు హనుమకొండ పట్టణానికి చేరుకున్న వారికి బీ అర్ ఎస్ శ్రేణులు స్వాగతం పలికారు. రైతులు బండెనకబండి కట్టి బయలు దేరారు. ఆటో కార్మికులు ఆటోల్లో సభకు బయలుదేరుతున్నారు యువకులు సైకిల్, మోటార్ సైకిళ్ల ద్వారా సభకు చేరేందుకు సిద్ధం అవుతున్నారు. 16 నెలల్లో రైతులను కాంగ్రెస్ తీవ్రంగా నష్టపరిచింది రైతు బంధు, రైతు రుణమాఫీ, బీమా సౌకర్యానికి ఎగ నామం పెట్టింది అని ప్రాంగణం లో చర్చ జరుగుతుంది. రైతులు లక్ష లాదిగా తరలి సభను విజయవంతం చేద్దామని ఇప్పటికే వేలాదిగా బయలుదేరారు. సభను విజయవంతం చేసేందుకు అన్ని వసతులు కల్పించాం ట్రాఫిక్ నియంత్రణకు ప్రైవేట్ వ్యక్తులను, పార్టీ వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగింది. సభకు వచ్చిన ప్రజలకు తాగునీరు, మజ్జిగను అందించనున్నారు సభను కచ్చితంగా విజయంతం చేస్తాం ప్రజలు కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారు దాస్యం వినయ్ భాస్కర్ ఎడ్ల బండి నడిపి కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొల్పారు. రైతులకు శాలువా కప్పి సత్కరించారు, మెమొంటోలు అందించారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ కు దక్కని ప్రాధాన్యత

## మీడియా పాయింట్ ఫ్లెక్సీ నుండి ప్రతి ఫ్లెక్సీలో హరీష్ రావు ఫోటో మాయం.

**హరీష్ ను కావాలనే పక్కకు పెడుతున్నారని సోషల్ మీడియాలో వైరల్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు జరిగే రజతోత్సవ సభ కు హరీష్ రావుకు పార్టీ ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది గత వారం రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గత నెల రోజుల నుంచి ఎంతో అట్టహాసంగా హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి లో భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ప్రతిష్టత్మంగా చేపడుతున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి పార్టీలో నంబర్ 2 పొజిషన్ లో ఉన్న హరీష్ రావును పక్కకు పెడుతున్నారని బహిరంగ సభ ఏర్పాట్లలో హరీష్ రావుకు ప్రాధాన్యత దక్కడం లేదని గత వారం రోజులుగా ప్రతిపక్ష నాయకులతో పాటు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ గా మారుతున్నాయి.. బిఆర్ఎస్ శ్రేణులు ఈ వార్తలను కొట్టి పారేస్తున్న జరుగుతున్న కొన్ని సంఘటనలు చూస్తే ఆ వార్తలు నిజమే అనిపిస్తున్నాయి..మీడియా పాయింట్ మొదలుకుని ప్రతి ఫ్లెక్సీ లోనూ హరీష్ రావు ఫోటో మాయం..2001లో టిఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటినుండి నేటి వరకు దాదాపు 25 సంవత్సరాలు పార్టీ అధినేత కేసిఆర్ తో కలిసి నడిచి 14 సంవత్సరాల ఉద్యమం మరో పది సంవత్సరాలు తెలంగాణలో అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ పార్టీకి ప్రతి ఎన్నికల్లో ట్రబుల్ షూటర్ గా పేరు తెచ్చుకున్న హరీష్ రావు గత 16 నెలలుగా పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా అటు అసెంబ్లీ లోను ఇటు ప్రజాక్షేత్రంలోనూ అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్న హరీష్ రావుకు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ సభకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని స్పష్టంగా అర్థమవుతుంది... ప్రధానంగా సభ వేదిక దగ్గర ఏర్పాటుచేసిన మీడియా పాయింట్ వెనకాల ఉన్న ఫ్లెక్సీలో కేవలం కెసిఆర్, కేటీఆర్ ఫోటో మాత్రమే ఉంది.. అలాగే 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ వేదిక ముందు ఏర్పాటుచేసిన సిల్వర్ జూబ్లీ కటౌట్ దగ్గర కూడా కేసీఆర్ కేటీఆర్ ఫోటో మాత్రమే ఉంది అలాగే ఎంతో పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన బహిరంగ సభ ప్రాంగణం చుట్టూ పెద్ద పెద్ద కటౌట్లు కూడా కేసీఆర్ కేటీఆర్ నిలువెత్తు ఫోటోలు మాత్రమే దర్శనమిస్తున్నాయి..నిరుత్సాహంగా హరీష్ రావు వరంగల్ పర్యటన..శనివారం వరంగల్ పర్యటనలో కూడా హరీష్ రావు ముభావంగానే కనిపించాడు. ఉదయం 10 గంటలకు వరంగల్ చేరుకున్న హరీష్ రావు హనుమకొండలో ఒక ప్రైవేటు ఫంక్షన్ కి హాజరై సభ వేదిక వద్దకు చాలా ఆలస్యంగా చేరుకున్నారు. వేదిక దగ్గర ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కూడా జిల్లా బిఆర్ఎస్ నాయకులతో అంటీ ముట్టనట్లే ఉన్నారు..



# అభివృద్ధి పనుల్లో పురోగతి కనిపించాలి

**ఇంజనీరింగ్ అధికారులతో వివిధ అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష**

**నీటి సరఫరా లో ఆటంకాలు లేకుండా క్షేత్ర స్థాయి లో పర్యటించండి**

**నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా**

**నగర మేయర్ గుండు సుధారాణి**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగరంలో వివిధ పథకాల కింద చేపట్టబడి కొనసాగుతున్న పలు అభివృద్ధి పనుల లో పురోగతి కనిపించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులకు సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ చాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మేయర్ హాజరై పలు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షి ంచారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా వివిధ డివిజన్ లలో వివిధ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఏ ఈలు వారిగా సమీక్షి ంచిన అనంతరం మేయర్ మాట్లాడుతూ వివిధ డివిజన్ లలో పనులు కొనసాగే క్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల నాణ్యతను పరీక్షి ంచి నిర్మాణ ప్రమాణాలను పాటించేలా చూస్తూ సూచించిన గడువులో పనులు పూర్తి చేసేలా కాంట్రాక్టర్ లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరా లో ఆటంకాలు లేకుండా చూడాలని పాత పైపు లైన్ ఉన్న ప్రాంతాల్లో లీకేజీలు ఏర్పడి నీటి వృథా జరిగే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాలను గుర్తించి కొత్త పైప్ లైన్ వేయడానికి అంచనాలు తయారు చేసేలా చూడాలని క్షేత్ర స్థాయి లో ఏ ఈ లు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఏర్పడ్డ లీకేజీ లను యుద్ధ ప్రాతిపదికన అరికడుతూ నీటి వృథాను అరికట్టడం తో పాటు నీటి సరఫరా జరిగే పరిస్థితి లేని టెయిలెండ్ ప్రాంతాల్లో నీటి ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలని ఈ సందర్భంగా మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ ఈలు శ్రీనివాస్ రవికుమార్ మాధవి లత డిఈలు కార్తీక్ రెడ్డి సారంగం రాజ్ కుమార్ రంగా రావు కృష్ణ మూర్తి తో పాటు ఏఈ లు డిఇలు తదితరులు పాల్గొన్నారు.



# ఏర్లీబర్డ్ లక్ష్యాలను సాధించాలి సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి

**రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్,**

**హాజరైన బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఏర్లీబర్డ్ లక్ష్యాలను సాధించాలని సి డి ఎం ఏ డా.టి కే శ్రీదేవి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సి డి ఎం ఏ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించడానికి సూచనలు చేశారు. జీ డబ్ల్యూ ఎం సి నుండి బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సి డి ఎం ఏ మాట్లాడుతూ 5!! రిబేట్ (ఎర్లీ బర్డ్ ఆఫర్)ను ఆయా మున్సిపాలిటీ ల పన్ను లక్ ్యం లో 45 శాతం సాధించాలని రిబేట్ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి కేవలం నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున ఈ ఎర్లీ బర్డ్ పథకం గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయా మున్సిపాలిటీ లకు సంబంధించిన వార్షిక గణాంకాలు ఈ నెల 30లోగా సమర్పించాలని సి డి ఎం ఏ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ జే ఏ ఓ సరిత తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అనుమతులు లేని అవని జూనియర్ కళాశాలలను సీజ్ చేయాలి

**ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జు**

*ఏప్రిల్ 26. ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

రాష్ట్ర విద్యా శాఖ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా హన్మకొండ పట్టణం భీమారం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాలలో నిర్వహిస్తున్న అవని జూనియర్ కళాశాలలను సీజ్ చేసి ఆ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హనుమకొండ పట్టణ నుండి అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఎఫ్ డి ఎస్)తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ.. భీమారం, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతంలోని అవని జూనియర్ కళాశాల ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా, పెద్ద పెద్ద హోర్డింగులు ఫ్లెక్సీలు బ్రోచర్లు వేస్తూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుంది, పేరుకు అకాడమీ లని చెప్పుకుంటూ విద్యాశాఖ కండ్లు గప్పి జూనియర్ కళాశాలలు నిర్వహించడం సిగ్గుచేటు, కళాశాల పర్మిషన్ లేకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ కళాశాలలు నిర్వహిస్తూ, అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు లక్షలలో వసూలు చేస్తున్న అవని యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ కళాశాలలను సీజ్ చేయాలని గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## నేరాలు-దారుణాలు

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

*పరకాల ఏప్రిల్ 26 (ప్రభాత వార్త)*

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. శనివారం పరకాల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం



జాన్ పాక గ్రామంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 300 లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేయగా, 25 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరి పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ తాతాజీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత గుట్కా, గుడుంబా ఎవరైనా అమ్మినా, తయారు చేసినా.. రవాణా చేసినా చట్ట ప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, విజయ్ కుమార్, పృథ్వి,శ్రీనాథ్, ప్రశాంత్, సుమన్ లు పాల్గొన్నారు.

# బాలికలపై లైంగిక దాడులను నిరోధించాలి

*హసన్ పర్తి, ఏప్రిల్ 26, (ప్రభాతవార్త)*

బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను నిరోధించడంలో మత పెద్దల పాత్ర ఎంతో ముఖ్యమైనదని బిషప్ జన్ను ఇర్మియా తెలిపాడు. శనివారం ఎఫ్.ఎం.ఎం సాంఘిక సేవా సంస్థ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, సహకారంతో వరంగల్ లోని పైడిపల్లి గ్రామం లో గల కల్వరి బైబిల్ చర్చి లో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన వరంగల్ త్రినగర పరిధిలోని క్రైస్తవ పాస్టర్స్ కు కమ్యూనిటీ పెద్దలకు, టీచర్స్ కు బాలలపై జరుగుతున్న లైంగిక దోపిడిని నిరోధించడంలో మత పెద్దల పాత్ర అనే అంశం పైన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది .ఈ సదస్సుకు హాజరైన బిషప్ జన్ను ఇర్మియ మాట్లాడుతూ ప్రస్తుతం బాలల హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా ,బాలలను అనేక రకాలుగా లైంగిక దోపిడీలకు ఆన్లైన్ , ఆఫ్లైన్ రూపంలో గురి చేయడం జరుగుతుందని దీన్ని నిర్మూలించడం కొరకు ప్రజల్లో తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కలిగించాలని ఎవరైనా బాధిత కుటుంబాలు ఉన్నట్టయితే వారిని చేరదీసి సరైన చర్యలు తీసుకోవాలని కోరాడు. ఒకవేళ పిల్లల హక్కులకు భంగం కలిగిన ,బాలలపై లైంగిక దాడులకు ఎవరైనా ప్రయత్నం చేసిన అటువంటి సమస్యలను గుర్తించి చైల్డ్ లైన్ 1098, పోలీసు 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు అంతేకాకుండా బాలలపై జరుగుతున్న లైంగిక దోపిడీలు నిరోధించడంలో క్రైస్తవ మత పెద్దలకు పాస్టర్లకు సామాజిక బాధ్యత ఉందని,పాస్టర్ కే నరేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో నందు సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎం.అజయ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ తో పాటు పాస్టర్ల సహవాసం బాధ్యులు జూపాక యాకోబ్, ఎర్రోళ్ల ప్రభాకర్, స్థానిక పాస్టర్ ఏ.రవి పాల్ ,దామెర శ్యామ్, వరంగల్ మూడో డివిజన్లో నుంచి సుమారు 80 మంది దైవ సేవకులు, పాస్టర్లు ,నాయకులు ,సువార్తికులు పాల్గొన్నారు.






## భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు

*కాటారం(పలిమెల), ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి చట్టం స్థానంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి, ఆర్ఓఆర్ చట్టం 2025పై రైతులకు అవగాహన కల్పించుట కొరకై రేపు 28న సోమవారం మధ్యాహ్నం 12గంటలకు పలిమెల రైతువేదిక యందు భూ భారతి, ఆర్ ఓఆర్ చట్టం 2025పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని పలిమెల తహశీల్దార్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమములో జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొని భూభారతి చట్టంపై అవగాహన కల్పించాలని అన్నారు. కావున పలిమెల మండలంలోని రైతులు, ప్రజాప్రతినిధులు ఇట్టి అవగాహన సదస్సులో పాల్గొని విజయవంతం చేయగలరని పలిమెల తహసిల్దార్ ప్రకటనలో కోరారు.

## రేపటి నుండి పోలీస్ ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలిమెల మండలంలో పోలీస్ ప్రజా భరోసా, అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్‌ను రేపటి నుండి ఈనెల 30వరకు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ కిరణ్ ఖరే శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. వాలీబాల్ టోర్నమెంట్‌లో భూపాలపల్లి, ములుగు, బీజాపూర్(ఛత్తీస్‌ఘఢ్), గడ్చిరోలి(మహారాష్ట్ర) జిల్లాలకు చెందిన ఆసక్తిగత క్రీడాకారులు పాల్గొనవచ్చని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.25,000/-, రెండవ బహుమతి రూ.15,000/-, మూడవ బహుమతి రూ.10,000/-తో పాటు ట్రోఫీలు బహుకరించనున్నట్లు ఎస్పీ తెలిపారు. టోర్నమెంట్‌కు ఎలాంటి ఎంట్రీ ఫీజు అవసరం లేదని, క్రీడాకారులకి భోజన వసతితో పాటు దూరప్రాంతాల నుండి వచ్చేవారికి వసతి సౌకర్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, మరిన్ని వివరాల కోసం 917396147071, 917306907549 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

*గణపురంఏప్రిల్ 26 ప్రభాతవార్త*



మండలంలోని బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారబించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట పిఏసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి చోటేమియా డిసిఒ వాల్యా నాయక్ , ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో భాస్కర్ ,అగ్రికల్చర్ ఏవో ఐలయ్య, పిఏసిఎస్, డైరెక్టర్స్ సధాకర్ రావు పూజారి రాజేందర్ నామాల రమేష్ మాజీ ముత్యాల రాజయ్య మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నియర్ నాయకులు కొడారి బాబు చింత రెడ్డి సమ్మిరెడ్డి మాజీ చైర్మన్లు ప్రజాప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం

**జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ**

*మల్హర్ రావు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

మండలంలోని కొయ్యూరు గ్రామంలో గల రైతువేదికలో శనివారం జరిగిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చట్టం యొక్క ప్రాధాన్యతలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల హక్కులు కల్పనకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో అనేక సమస్యలకు పరిష్కారం కాకుండా పెండింగ్ ఉన్నాయని, కానీ అలాంటి అన్ని సమస్యలు భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీసేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ లో ఎలాంటి ప్రస్తావన




లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్ పై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 31న భూ భారతి చట్టంలోని నిబంధనల ప్రకారం భూ రికార్డులను అప్డేట్ చేస్తామన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు అందచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాకు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ సమగ్రమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిపై ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ చట్టంతో భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ధరణి నుంచి కొత్త పోర్టల్ భూ భారతికి మారుతున్నందున ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్లడానికి పైలెట్ స్టడీ క్రింద రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెలలో మన జిల్లా నుండి ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ రవికుమార్, సింగిల్ విండో చైర్మన్ మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదల కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

**-మహదేవపూర్**

**ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక రెడ్డి**

*కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

కాటారం సెక్టార్ పరిధిలోని అంగన్వాడి సెంటర్స్ లలో ఇసిసిఈ డే మరియు అన్యువల్ డే ప్రోగ్రామ్స్ అంకుషాపూర్‌లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ రాధిక రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో సిడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ ..వెయ్యి రోజుల ప్రాముఖ్యతను జాగ్రత్తలను వివరించారు. రెండు సంవత్సరాల ఆరు నెలల పిల్లలను పూర్వ



ప్రాథమిక విద్య అందించడం వలన పిల్లలకు శారీరక మానసిక మేధావికాస అభివృద్ధి పెరుగుతుందని, తల్లి దండ్రులు గమనించి పిల్లలను అంగన్వా డి సెంటర్స్ లలో పంపించాలని చెప్పారు. ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ శివ రాణి, అంగన్వాడీ టీచర్స్ షహదా బేగం, శ్రీలత, అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఊరచెరువు శిఖం ఖాళీ స్థలాన్ని మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలి

**- డివైఎఫ్ఐ జిల్లా**

**కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్**

*కాటారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

ఊర చెరువు శిఖం ఖాళీ స్థలాన్ని మినీ స్టేడియం కానీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ గాని కేటాయించి అభివృద్ధి చేయాలని,లేకపోతే కాటారంలో నిరుపేదలకి ఇళ్ల స్థలాల కోసం కేటాయించండని, స్పందించకపోతే పేద ప్రజలతో కలిసి అదే స్థలంలో ఇళ్ల స్థలాల పోరాటం చేస్తాం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో ఈమధ్యకాలంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పోర్ట్స్ అరేనా కాంప్లెక్స్ అభివృద్ధి పనుల నిమిత్తం కోటి రూపాయల నిధులను కాటారం సబ్ డివిజన్‌కి కేటాయించి గ్రామపంచాయతీ కేంద్రంగా శిలాఫలకాన్ని ఆవిర్భవించడం జరిగిందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మంత్రివర్యులు కాటారంకేంద్రంగా ఉన్నటువంటి ఊర చెరువు హద్దులు దాటిన తర్వాత ఖాళీగా ఉన్న శిఖం భూమిని స్పోర్ట్స్ కాంప్లెక్స్ కానీ, మినీ స్టేడియంకు గాని, నూతన గ్రంథాలయ ఏర్పాటు కానీ ఉపయోగించే విధంగా సంబంధిత




అధికారులు దానిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ పని నిమిత్తం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా మినీ స్టేడియం లేక కాటారం ప్రాంత యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని కనీసం స్పోర్ట్స్ అరేనా కాంప్లెక్స్ ఉండాలనే సదుద్దేశంతోనే మంత్రివర్యులు కోటి రూపాయల నిధిని కేటాయించారని మేము భావిస్తున్నామని దానికోసం కొంత స్థలాన్ని కేటాయించినట్టుగా వార్తలు వస్తున్నా, పూర్తిస్థాయిగా దాన్ని నియమించినట్టుగా మేము భావించడం లేదని, అందుకోసం నిధులు వృధా కాకుండా మినీ స్టేడియం కోసం ఇంతకుముందే గత ప్రభుత్వ హయంలో కేటాయించిన 30లక్షలు కానీ లేదా మంత్రి కేటాయించిన కోటి రూపాయల నిధిని గాని ఆ స్థలంలో ఉపయోగించే విధంగా మంత్రి యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించి యువకులకు గాని, స్థానిక ప్రజలకు గాని ఏప్రభుత్వ పనికి ఉపయోగించ బడిన పరిస్థితుల్లో స్థానికంగా రూమ్ రెంట్లు కట్టుకుంటూ ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ఆస్థలాన్ని కేటాయించాలని ఆయన సూచించారు. లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజలను కూడా కట్టుకొని ఆస్థలంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలకే ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం పోరాటాలకు సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. తక్షణమే ఆ స్థలాన్ని ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకొని దాని చుట్టూ పెన్షన్ ఏర్పాటు చేసి ఆ భూమిని ప్రభుత్వానికి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాపాడే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిపల్లి సందీప్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్, మంతెన సుధాకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేసేందుకే బిఆర్ఎస్ సభ:

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల ఏప్రిల్ 26 (ప్రభాత వార్త)*

తెలంగాణ రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికే కేసీఆర్ ఎల్కతుర్తిలో బిఆర్ఎస్ బహిరంగ సభ నిర్వహిస్తున్నారని పరకాల శాసనసభ్యుడురేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పదేళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఏం చేసారో చెప్పి రేపు ఎలకతుర్తిలో నిర్వహించే బిఆర్ఎస్ సభను జరుపుకోవాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ పార్టీ నిర్వహించేది రజతోత్సవ సభ కాదు అనైతిక సభ అని, కే సి ఆర్ చరిత్ర అబద్ధాల చరిత్ర అని అన్నారు. సోనియమ్మ కాళ్ళ మొక్కి,తెలంగాణ కాంగ్రెస్ వల్లే వచ్చిందని నాడు ప్రజలకు చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మిగులు బడ్జెట్ తో ఉన్న ధనిక రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజమని అన్నారు.ఏ కాస్త రాజకీయ నైతికత ఉంటే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను రాజీనామా చేయించి, ఎన్నికలకు రావాలని కెసిఆర్ కు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్ర కల సహకారం చేసింది కాంగ్రెస్ పార్టీ, తల్లి సోనియమ్మా అని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యల కు దేశంలో ఒకటవ స్థానంలో ఉందని, నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ.. 2 లక్షల లోపు రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500రూ బోనస్, సకాలంలో వడ్ల కొనుగోలు చేస్తున్నామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వయాంలో వర్షాలు వచ్చినా.. వరదలు వచ్చినా కనీసం ప్రజలను పరామర్శించలేదు అని ఫామ్ హౌస్ దాటలేదని, అధికారంలో ఉన్ననాడు సచివాలయానికి రాలేదన్నారు. ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీకి రాలేదు,ప్రజల్లోకి రాలేదు.. కేసీఆర్ జీవితమంతా ఫామ్ హౌసే అని,నేడు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తున్నారని అన్నారు. కెసిఆర్ ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడం, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు, జీవితాలతో కెసిఆర్ ఆడుకుంటున్నాడని అన్నారు. ప్రతిపక్ష పార్టీ రాజకీయాలు నిజాయితీతో చేస్తూ,ప్రభుత్వం తప్పులు చేస్తే సూచనలు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు.పదేళ్ళు అధికారంలో ఉండి ఏం సాధించారని గొప్పలు చెప్పుకోవడానికి మీ రజతోత్సవం అని,ధరణి పేరిట భూములు తమ అనుచరుల పేరు మీద పట్టాలు చేయించుకున్నందుకా,కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణం చేసి వందల కోట్లు దోచుకున్నందుకా,ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకు పంపినందుకా,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వామని చెప్పేందుకా,దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కట్టించినందుకా అని ప్రశ్నించారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశల వారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తామని, గురుకుల పాఠశాల విద్యార్థులకు 40 డైట్ చార్జెస్, ఇందిరమ్మ ఇల్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## డైట్ కళాశాలలో ఎమ్మార్పీ, డీఆర్పీల సెలక్షన్

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 26 :*

వచ్చే విద్యా సంవత్సరం 202526కి గాను నిర్వహించనున్న ఉపాధ్యాయుల శిక్షణలకు సంబంధించి జిల్లా విద్యాశాఖ ఇప్పటికే ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులను జిల్లా స్థాయి మరియు మండల స్థాయి రిసోర్స్ పర్సన్లుగా పనిచేయుటకు అప్లికేషన్లను ఆహ్వానించడం జరిగింది. అయితే ఇందుకు స్పందించిన జిల్లాలోని చాలామంది ఉపాధ్యాయులు అప్లై చేసుకోవడం జరిగింది. వారందరికీ ఈనెల వచ్చే సోమవారం రోజు అనగా 28 .04.2025 న జిల్లా ఉపాధ్యాయ శిక్షణ సంస్థ (డైట్) హనుమకొండ నందు డెమో మరియు ఇంటర్వ్యూకు ఉదయము 9:30 నుండి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆరోజు నిపుణులైన బృందం వచ్చి ఈ ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను రిసోర్స్ పర్సన్లుగా ఎంపిక చేయడము జరుగుతుందని ఆమె తెలిపారు.

## జనగణనలో కుల గణన చేయాలి

### కేంద్రం తెలంగాణలో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం చేయాలి

### బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకటరాములు

*ఏప్రిల్ 26, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

కేంద్ర ప్రభుత్వం తక్షణమే జనగణనలో కుల గణన చేయాలని, బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మాన బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టి, 9వ షెడ్యూల్ లో పొందుపరచి చట్టం చేయాలని బి.సి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకటరాములు డిమాండ్ చేశారు. బి.సి రిజర్వేషన్ల అమలుపై హనుమకొండ జిల్లా కేంద్రం బాలసముద్రం సిపిఐ కార్యాలయంలో బి.సి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తిని సదానందం అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన బి.సి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల గణన ఆధారంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం బి.సి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బి.సి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు బి.సి లకు కల్పించాలని ఆయన డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి లకు విద్య, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థలలో కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్నట్టు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లను సాధించడం కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన బి.సి సమాజం నేడు వారి హక్కులు సాధించుకోవడం కోసం జరిగే ఉద్యమంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని, సబ్బండ కులాలు ఏకమై బిజెపి రాజకీయ నాయకులను నిలదీయాలని, పార్టీలకతీతంగా బి.సి సమాజం ఏకం కావాలని పిలుపునిచ్చారు. బి.సి హక్కుల సాధనకు ఎస్సీ ఎస్టీ లు మద్దతివ్వాలని, ఆనాడు మండల్ కమీషన్ అమలుకు మాన్యశ్రీ కాన్షీరామ్ మద్దతుగా నిలిచారని, అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ ల అభివృద్ధికి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించినా వారు ఆ సభల్లో మైనార్టీలుగా ఉండడం వల్ల బహుజన సమాజ అభివృద్ధికి మేలు చేయలేని నిస్సహాయ స్థితిలో 75 ఏండ్లు గడిచిపోయాయని, చట్టసభల్లో బి.సి ల వాటా భర్తీ ద్వారానే బహుజన సమాజ అభివృద్ధి జరుగుతుందని అందుకోసం ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీలు ఐక్య పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. బి.సి హక్కుల కోసం బి.సి సమాజం భావజాల వ్యాప్తి బాగానే జరిగిందని భౌతిక ఏకీకరణకు విస్తృత ప్రయత్నం చేస్తే రాజ్యాధికారం సులువుగా వస్తుందని అన్నాడు. సకల సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమేనని రాజ్యాధికార పోరులో ఆల్ ఇండియా కూటమి లాంటివి మరింత బలపడాలని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ జనాభాలో 90 శాతంగా ఉన్న బీసీ సమాజం 10 శాతం గా ఉన్న ఆధిపత్య కులాలచే పాలించబడడం విచారకరమన్నారు. దేశంలో వేయబడిన అన్ని బీసీ కమిషన్లు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సూచించినప్పటికీ పాలకులు పాటించడం లేదని ధ్వజమెత్తారు. భారత్ బచావో నాయకులు దొమ్మాటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బీసీలు అంటే బెస్ట్ క్లాస్ నైపుణ్యత కలిగిన వారని, పాలకులు కావాలనే ఆర్థికంగా, సాంఘికంగా వెనకకు నెట్టివేసి వెనుకబడిన తరగతులని ఎద్దేవ చేస్తున్నారని మండిపడినారు. సైంటిఫిక్ స్టడీ ఫెడరేషన్ చైర్మన్ చార్వాక మాట్లాడుతూ కులము లేని మతము లేని సమాజం కొరకు, విజ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించుకోవడం ద్వారా బీసీ సమాజం చైతన్యవంతమైతే విప్లవం అనివార్యమని పేర్కొన్నారు. బీసీ హక్కుల సాధన సమితి హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులగణన చేసి బీసీ బిల్లు పెట్టాలని, పార్లమెంటులో బిల్లు పెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి కోర్టు అడ్డంకులను నిరోధించాలని తెలిపారు. జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు పార్లమెంటు, అసెంబ్లీ, రాజ్యసభ, విధాన సభలలో జనాభా ఆధారంగా కేటాయింపులు ఉండాలని డిమాండ్ చేశారు. తమిళనాడు తరహా బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరినారు. దేశవ్యాప్తంగా నేటికీ బీసీ కులాలు వెనుకబడి ఉండడానికి పాలకవర్గాలు అవలంబించే బీసీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమన్నారు. మహిళా లకు 33 శాతం రిజర్వేషన్లు ఆమోదించి అటుకెక్కించారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమావేశంలో బైరి తిరుపతి, మడ్డి రాజారాం, బి రమేష్, టి ప్రశాంత్, పి రామ్ గోపాల్ చారి, జి రాజేందర్, పాలబిందెల సాత్విక్, పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఆటో కార్మికుల పొట్టకొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

*ఏప్రిల్ 26, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేసిందని మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభకు ఆటో కార్మికులు నిర్వహించిన ర్యాలీని వినయ్ భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా 800 ఆటోలు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఎల్కతుర్తి సభకు వరకు ఆటోలు వెళ్లాయి.సందర్భాన్ని పురస్కరించుకొని దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూసంవత్సరానికి ఆటో కార్మికులకు 12000 వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి... కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడేలా చేశాయి అన్నారు.ఆటో కార్మికుల జీవనోపాధి కరువై... వందలాది మంది ఆటో డ్రైవర్లు ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకున్నారు అన్నారు.కేసీఆర్ హయాంలో ఆటో కార్మికులకు టాక్స్ రద్దు చేయడం జరిగింది, ఆటో కార్మికులకు రుణాలు అందించడం జరిగింది, ఆటో కార్మికులకు లైసెన్స్ లు ఇవ్వడం, కార్మిక శాఖ ద్వారా లబ్ది జరిగేలా చూశాం అన్నారు.హనుమకొండ జిల్లాలో ఆటో కార్మికుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది, ఆటో కార్మికుల ను బలోపేతం చేసేందుకు సహకార సంఘాన్ని సైతం ఏర్పాటు చేశాం అన్నారు.కరోనా సమయంలో చనిపోయిన ఆటో కార్మికులకు నగదు సాయం అందించడం జరిగింది, రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా 800 ఆటో కార్మికులు తరలి వస్తున్నారు.ఇప్పటికే 100116 సభకు విరాళం అందించారు. కాగా పార్టీ కార్యాలయం నుంచి ఆటోలు ఎల్కతుర్తి వరకు వెళ్లాయి ఆటోలోనే దాస్యం వినయ్ భాస్కర్ ప్రయాణించారు.కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘాల నాయకులు రవీందర్ రెడ్డి, సంజీవ్, అనిల్ కుమార్, శ్రీధర్ రెడ్డి, కుమార్, బాలు, జయరాం, స్వామి, సంజీవ్, బాబు, రమేష్, రవీందర్, రాజేందర్, గణేష్, సంతోష్, నాగరాజు, శరత్, సమీర్, సుదర్శన్, రవి, కిట్టు, శ్యామ్, పాల్గొన్నారు.



## రహదారి పట్టిన వరి ధాన్యం రాకపోకలకు అంతరాయం

*రాయపర్తి ప్రభాకర్ ఏప్రిల్ 26*

రాయపర్తి మండలంలోని పాలకుర్తి కి వెళ్లే రోడ్డు మార్గంలో కొండూరు నుండి కొలనపల్లి వరకు రోడ్డు మీద రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు టూ వీలర్స్ త్రీ వీలర్ అయిన ఆటోలు వాహనదారులకు తీవ్ర సౌకర్యం కలుగుతుంది. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాస్పిటల్ కి వెళ్లాలని అత్యవసర ఎమర్జెన్సీ ఉన్నవాళ్లకి ఈ రైతులు ఆరబోసిన వరి ధాన్యం అడ్డుగా వచ్చి కింద పడటం జరుగుతుంది. అన్నదాతలు వరి ధాన్యాన్ని కల్లాలలో ఆరబోసుకొని మార్కెట్కు తరలించాలి. కానీ ఈ విధంగా చేయడం ద్వారా రోడ్డుమీద అత్యవసరంగా వెళ్లే వారికి చాలా ఇబ్బందులు యాక్సిడెంట్ జరగవచ్చు కావున దీనిని గమనించి రైతులు ఆలోచన చేసి వారి యొక్క వరి ధాన్యాన్ని కల్లాలలో ఆర పోయడం ద్వారా రహదారులపై వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండకుండా ఉంటుంది.



# రెస్టు రూమా..? వేస్ట్ రూమా..,?

స్టోర్ రూమ్ ను తలపిస్తున్న వైనం
మండు వేసవిలో మంచి నీటి కొరత
కనీస సౌకర్యాలు లేని పేషెంట్ బంధువుల విశ్రాంతి గది
పెద్ద ఆసుపత్రిలో సూపరిండెంట్ నిర్లక్ష్యం ?
ఆరు బయట సేద తీరుతున్న పేషంటు బంధువులు










**ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో సూపరిండెంట్ నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుంది. నిరుపేద ప్రజలకు వైద్యం అందించడంలో వైద్యుల నిర్లక్ష్యం ఒకవైపు అయితే సౌకర్యాల కల్పనలో సూపరిండెంట్ నిర్లక్ష్యం మరోవైపుగా కనిపిస్తుంది. ఏరియా ఆసుపత్రి నిర్వాహకుల నిర్లక్ష్యం పట్ల జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి లో పేషంట్ బంధువులు విశ్రాంతి తీసుకునేందుకు విశ్రాంతి గదిని ఏర్పాటు చేసినప్పటికీ కనీస సౌకర్యాలు లేక అది స్టోర్ రూమ్ ను తలపిస్తుంది. విశ్రాంతి గదిలో పరిశుభ్రత కొరవడం కనీస సౌకర్యాలు కనిపించకపోవడంతో విశ్రాంతి గది స్టోర్ రూమ్ గా మారింది. వివిధ రకాల రోగాలతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే పేషంటులు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాటు చేసిన విశ్రాంతపు గది లో వేస్ట్ మెటీరియల్ నిల్వ చేయడం జరిగింది. అట్ట డబ్బాలు ఎక్కడ చూస్తే అక్కడ విచ్చలవిడిగా కనిపించాయి. అందులో ఎంతో విలువైన మాస్కులు వృధాగా పడి ఉన్నాయి. వేలాది రూపాయలు వెచ్చించు కొనుగోలు చేసిన మాస్కులు అధికారుల నిర్లక్ష్యం కారణంగా వృధాగా పోతున్నాయి. అలాగే విశ్రాంతి గదిలో సేదతీరే రోగులకు మంచి నీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ గత రెండేళ్లుగా పనిచేయక అలంకారప్రాయంగా కనిపిస్తుంది. అసలే మండు వేసవికాలం ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటిన నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులు తాగడానికి మంచి నీళ్లు లేక డబ్బులు వెచ్చించి ఆసుపత్రి బయట దుకాణాల్లో నుండి బాటిల్లను కొనుగోలు చేస్తున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలు త్రాగడానికి నీటి సౌకర్యం లేకపోవడంతో బయట నీళ్ల బాటిల్లను కొనుగోలు చేయడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. సౌకర్యాలు కల్పించండి అని అధికారులను కోరినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోగుల విశ్రాంతపు గదిలో కనీసం చీపురు పట్టి ఊడ్చిన దాఖలాలు కూడా లేకపోవడంతో గదంతా ఒక డస్ట్ బిన్ లా కనిపించడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్ స్పందించి ఆసుపత్రిని పరిశీలించి రోగులకు సౌకర్యం కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## పాదయాత్రకు సంఘీభావం తెలిపిన లక్ష్మణ్ బాబు బడే నాగజ్యోతి

*ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :*



పాదయాత్రకు సంఘీభావం తెలియజేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ బాబు ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి సంఘీభావం తెలియజేసి 2028లో కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని మీరు పాదయాత్ర చేయడం చాలా హర్షించదగ్గ విషయమని లక్ష్మణ బాబు గారు అన్నారు మీరు స్వచ్ఛందంగా ఎర్రటి ఎండలో పాదయాత్ర చేయడం చాలా గొప్ప విషయమని మీకు జిల్లా పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను తర్వాత బడే నాగజ్యోతి మాట్లాడుతూ మీరు వెంకటాపురం మండలం నుంచి టిఆర్ఎస్ పార్టీ పుట్టి 25వ సంవత్సరాలు ఆయన సందర్భంలో ఎలుకతుర్తి లో రజతోత్సవ సభకు మీరు పాదయాత్ర చేయడం కెసిఆర్ పై మీకున్న అభిమానానికి నేను మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను పాదయాత్రలో పాల్గొన్న 25 మందికి మజ్జిగ ప్యాకెట్లు అందజేసి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు పాదయాత్ర చేస్తున్న వెంకటాపూర్ మండల టిఆర్ఎస్ నాయకులు 50 మంది అభినందించారు ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్ కాకులమర్రి ప్రదీప్ రావు వెంకటాపూర్ మండలం మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ దంపతులు మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోరిక హర్జీ నాయక్ మల్క రమేష్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి మాజీ ఎంపీపీ నర్సింగరావు మాజీ ఎంపిటిసి జనగాం రవీందర్ గాజుల సుమలత శ్రీనివాస్ మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి వెంకటాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్ర భద్రయ్య లింగాపూర్ అధ్యక్షుడు కళ్యాణ్ మాజీవార్డు మెంబర్ అంబటి నరసయ్య మాజీ జెడ్పిటిసి గోవిందరావుపేట తుమ్మల హరిబాబు మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి మంగపేట మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీ నారాయణ చిట్టి మల్లు సమ్మయ్య కన్నాయి గూడెం మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య కావేరి చిన్నికృష్ణ దుర్గం నారాయణ మరియు అంతటి రాము మరియు టిఆర్ఎస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదం తొక్కిన టిఆర్ఎస్ కార్యకర్తలు

సభకు పాదయాత్రగా వెళ్లిన టిఆర్ఎస్
ఆదివారం సభాస్థలికి చేరనున్న వైనం
రజితోత్సవ సభను విజయవంతం చేయాలి
టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు
ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి

**ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభకు వేలాదిమందిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు, టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, ములుగు మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతిలు అన్నారు. వెంకటాపూర్ మండలం నుండి ఎలుకతుర్తి సభాస్థలి వరకు కార్యకర్తలు, నాయకులు వందల సంఖ్యలో పాదయాత్రగా వెళ్లారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో నుండి మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోకుల ఆధ్వర్యంలో పాదయాత్రను శనివారం జడ్పీ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించగా, నూతన ఉత్సాహంతో కార్యకర్తలు నాయకులు పాదయాత్రలో చురుకుగా పాల్గొన్నారు. మొదట ములుగు సమీపంలోని ప్రేమనగర్ గట్టమ్మ దేవాలయం వద్ద మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ వారికి స్వాగతం పలుకగా, తల్లులను మొక్కి సభ విజయ వంతానికి తమను ఆశీర్వదించాలని వేడుకున్నారు. మండు టెండను సైతం లెక్కచేయక కదం తొక్కుతూ ఉత్సాహంగా పాదయాత్రను కొనసాగించారు. రాత్రి మల్లంపల్లి వరకు చేరుకొని అక్కడ సేద తీరారు. ఉదయాన్నే తిరిగి పాదయాత్రను ప్రారంభించి శనివారం హసన్పర్తి వరకు చేరుకొని ఆ తర్వాత ఆదివారం ఉదయం ఎలుకతుర్తి రజితోత్సవ సభా ప్రాంగణం వరకు చేరుకున్నారు.







## ఉగ్రదాడిని ప్రతి ఒక్కరు ఖండించాలి

బిజెపి జిల్లా నాయకులు పోరిక ఉత్తం కుమార్



**ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 30 మంది ప్రాణాలను తీసిన సంఘటన పట్ల బిజెపి ములుగు జిల్లా నాయకులు కోరిక ఉత్తంకుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇలాంటి అమానుష కాండను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. జమ్మూ కాశ్మీర్ పర్యాటక ప్రాంతానికి చూసేందుకు వెళ్లిన పర్యాటకులను కుల మతాలను అడిగి పాయింట్ బ్లాకులో 30 మందినీ ప్రాణాలు భరించిన సంఘటన దారుణమని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లౌకిక రాజ్యాన్ని సమపాల్లో నడిపిస్తుంటే ఉగ్రవాదులు నరమేధం సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం టెర్రరిస్టుల కార్యకలాపాలను తిప్పికొడతారని ఆయన అన్నారు.

## సిఐని కలిసిన బిజెపి నాయకులు

*ములుగు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :*



ములుగు సి ఐ డి.సురేష్ విధుల్లో చేరిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, ఇమ్మడి రాకేష్ యాదవ్, దొంతి రెడ్డి రాకేష్ రెడ్డి, నగరపు రమేష్, పైడి మల్ల రవితేజ, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):



జమ్ముకశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ మండల కేంద్రంలో హిందు యువకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సెంటర్ నుంచి హనుమాన్ ఆలయం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ ప్రదర్శన చేపట్టి పహల్గాం మృతులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొత్తం 140 కోట్ల మంది ప్రజలు ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని, భారత్లోకి చొప్పుకొచ్చి.. పాక్ ఉగ్రవాదులు దాడి చేయడం హేయమైన చర్య అని, ఉగ్రవాదంపై పోరులో 140 కోట్ల మంది ప్రజలు ప్రధాని మోదీ వెంట ఉంటారని, ప్రతి హిందు భారతీయులు బాధిత కుటుంబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉందని, పాకిస్థాన్ పై యుద్ధం చేసి పీవోకేను భారత్లో కలపాలని, అభివృద్ధి పథంలో నడుస్తున్న భారత్ పై ఉగ్రదాడి జరగడం అన్ని దేశాలు ఖండించిందని, పార్టీలు, సిద్ధాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పోరు జరపాలి. అందరు ఏకమై తీవ్రవాదాన్ని అంతం చేసి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని, ఉగ్ర వాదులకు సహాయం చేసే వారికి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో పూర్ణేందర్, బానోత్ యోగి, మాదాసు రంజిత్, గంగుల రాజ్ కుమార్, సాంబరాజు కిరణ్, రామిడి కరుణాకర్ పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం





అసైన్డ్ భూములు క్రయవిక్రయాలు చేయకూడదు.
కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ.
30 రోజుల్లో మ్యూటేషన్ ధరఖాస్తుల పరిష్కారం.
రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.
జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

**ఏటూరునాగారం రూరల్ఏప్రిల్ 26, ప్రభాత వార్త:** ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎల్టిఆర్, 1/70 గిరిజన చట్టాలు వర్తిస్తాయి. ఏజెన్సీ లో గిరిజననేతరులకు పట్టాలు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. 1970 వరకు గిరిజన చట్టాలు వర్తిస్తాయి అన్నారు. అసైన్డ్ భూమి అమ్మకం. కొనుగోలు చేయ కూడదన్నారు. వారసులకు మాత్రమే పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇనాం భూములు ఓ ఆర్ సి ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోనీ ఐటిడిఏ కార్యాలయం సమావేశం మందిరంలో ఏటూరు నాగారం తాసిల్దార్ జగదీశ్వర్ అధ్యక్షతన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందు పరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించు కుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ రాహుల్, ఎంపిఓ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ చిక్కుల కిరణ్, జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడికి కేంద్రానిదే బాధ్యత

ఉగ్రవాది దాడిలో 29 మంది ప్రాణాలు బలి...
యాత్రికుల మృతికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఏఐసిసి ఆదేశాల మేరకు మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు, జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడిలో మరణించిన యాత్రికులకు నిరసన తెలియజేస్తూ కొవ్వొత్తుల తో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాల డుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి గంటల సమయంలో మండల కేంద్రంలో ఇందిరమ్మ విగ్రహం వద్ద నుండి జాతీయ రహదారిపై పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన యాత్రికులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, వారి ఆత్మలకు శాంతిని చేకూర్చాలని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ సందర్భముగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడికి కేంద్రాన్ని బాధ్యత అని, కాశ్మీర్లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. చనిపోయిన వారికి సంతాపం తెలిపారు. దేశంలో ఉన్న రక్షణ వ్యవస్థ లోపం వల్లే ఉగ్రవాదులు ఉచ్చలవిడిగా ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. జమ్మూ కాశ్మీర్ నందు పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో సుమారుగా 29 మంది మృతి చెందారని అన్నారు. జమ్మూ కాశ్మీర్ అందాలను వీక్షి ంచడానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్ తీవ్రవాదులు చేసిన దాడి అమానవీయం అని అన్నారు. పాకిస్థాన్ గుండాలు భారతదేశ సరిహద్దులో జొరబడుతుంటే కేంద్ర బలగాలు ఏం చేస్తున్నాయి అర్థం కావట్లేదు అని, కేంద్ర ప్రభుత్వం తప్పిదం వల్లనే పహల్గామ్ దాడి జరిగిందని అన్నారు. ఈ దాడి పట్ల నైతిక బాధ్యత వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవతా విలువలు నశించేలా కాల్పులు జరిపిన దుండగులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలి అని డిమాండ్ చేశారు. దాడిలో మరణించిన కుటుంబాలకు ఆత్మ శాంతిని చేకూర్చాలని కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల , గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, , మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా..

*ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని కొన్ని ప్రైవేటు డిగ్రీ కాలేజీ లు డిగ్రీ పరిక్షలకు సంబందించిన విద్యార్థుల ఫీజులు చెల్లించని నేపధ్యం లో, ఈ నెల28 వ తేది (సోమవారం) నుంచి జరుగవలసిన కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ (రెగ్యులర్) రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరిక్షలు, డిగ్రీ (బ్యాక్ లాగ్) మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ పరిక్షలు వాయిదా వేస్తునట్టు, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, తిరిగి ఈ పరిక్షలు ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని, విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు గ్రహించాలని ఆ ప్రకటనలో వెల్లడించారు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అన్నారు.




## దసరా పండుగకు వచ్చిన బతుకమ్మ చీరలు ఏమాయే?

రాజమల్ల సుకుమార్

*మంగపేట ఏప్రిల్26, ప్రభాత వార్త .*



దసరా పండుగకు రెండు రోజుల ముందు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు ప్రభుత్వం ద్వారా పంపినీ చేయబడిన దసరాకు వచ్చిన బతుకమ్మ చీరలను నాటి నుంచి నేటి వరకు పంపిణీ చేయకుండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో భద్రపరచడం జరిగిందని తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి దసరా చీరలను పంపిణీ చేయవలసిందిగా తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ఎస్సీ ఎస్టీ ట్రాసిటి విజిలెన్స్ అండ మానిటరింగ్ మాజీ జిల్లా సభ్యులు రాజమల్ల సుకుమార్ జిల్లా కలెక్టర్ గారినీ కోరారు లక్షల రూపాయలు వెచ్చించి చీరలను కొనుగోలు చేసిన ప్రభుత్వం0, ప్రభుత్వ యంత్రాంగం దసరా నుంచి నేటి వరకు ఎందుకు పంపిణీ చేయకుండా నిరక్ష ్యం చేస్తుందో అర్థం కావడం లేదని తక్షణమే చీరలను పంపిణీ చేయాలని లేకపోతే లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన చీరలు పాడైపోయే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ గారి దక్షి ణం స్పందించి దసరా చీరలు పంపిణీ చేయవలసిందిగా సుకుమార్ కోరారు.

## అన్నారంలో సాకార కొనుగోలు కేంద్రం ప్రారంభం!



**తాడ్వాయి ప్రభాతవార్త ఏప్రిల్ 26** మండలంలోని అన్నారంలో సాకార సంఘం దావ్యంకొనుగోలు కేంద్రం శనివారం ప్రారంభించారు. సంఘం చైర్మేన్ పులిసంపత్ ఆదేశాలమేరకు రైతులకు సేవలంచాలని ఉద్దేశ్యంతో దాన్యంకేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. సంఘం ఇంచార్జీ టి,ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలొ పెద్దమనిషి పులినర్సయ్య మాట్లాడుతు రైతులందరు ఈసంఘం సేవలను ఉపయే గించు కోవాలని కోరారు. రైతులందరు పండించిన దాన్యాన్ని సాకార సంఘానికి తరలించి ఈకేంద్రం సేవలను వినియేగించు కోవాలని తెలిపారు. దళారులను ఆశ్రయించి పోస పోవద్దన్నారు రైతులకోసం పనిచేర్తున్నందున రైతులు కూడ దోహద పడాలన్నారు. ఈకార్యక్రమంలో సాకార సంఘం ఉపాధ్యక్షులు ఇఅదాసపు లాలయ్య, పులిరవి మేడిశెట్టిపురుషోత్తం, దానుకనర్సయ్య, మేడిశెట్టి నర్సింహయ్య, పల్నాటివెకన్న, ఇందారపు లక్ష్మయ్య, మర్రినర్సయ్య సాయిరినచ్చినర్సు, కాటాపురం అన్నారం, ఆయా గ్రామాలలోని రైతులు ఈసంఘం కొనుగోలు కేంద్రానికే దాన్యాన్ని విక్రయించాలని కోరారు.

## ఉద్యోగ జీవితం సంతృప్తిని ఇచ్చింది..

*ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

ఉద్యోగ జీవితం సంతృప్తిని ఇచ్చింది" అని కాకతీయ యూనివర్సిటీ ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య అన్నారు, ఈ నెల చివర తన ఉద్యోగ విరమణ చేస్తున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యం లో, అధ్యక్షులు డాక్టర్ ఎస్. సుజాత అధ్యక్షతన, విశ్వవిద్యాలయ అతిది గృహం లో నిర్వహించిన ముందుస్తు ఉద్యోగ విరమణ సన్మాన సభలో, సన్మానాని స్వీకరించి మాట్లాడుతూ సుమారు 4 దశాబ్దాల ఉద్యోగ జీవితం లో వివిధ హోదాలలో, వివిధ కార్యా లయాల లో, కాలేజీ లలలో పని చేసిన అనుభవాన్ని పంచుకున్నారు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేసారు, శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్చాల తో గెజిటెడ్ అధికారుల సంఘం తోట రాజయ్య దంపతులను సన్మానించారు, సెక్రటరీ హబీబుద్దిన్ వందన సమర్పణ గావించారు..

# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూభారతి చట్టం

## -నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

## -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,ఏప్రిల్26,ప్రభాతవార్త: భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం గొప్ప వేదికగా మరనుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం బయ్యారంలోని శ్రీకోదండ రామచంద్రస్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారిలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన చట్టాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రైతుల భూసమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయసేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను తహశీల్దారు స్థాయి నుండి ఆర్డీవో, కలెక్టర్ తదితర స్థాయిల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేకన అనేకమంది ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఇప్పుడు ఆ సమస్య లేదని




ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీచేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో గ్రామపాలన అధికారి సర్వేయర్లను నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండడం జరుగుతుందన్నారు.

-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతికై కృషిచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. గత ధరణి పోర్టల్‌లో పేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత భూభారతి చట్టంలో నిజమైన లబ్దిదారులకు క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయంలో సమస్యను పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు. గతంలో సాదాబైనామా ధరకాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవారికి కడుపునిండా అన్నం పెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కొటిగా అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు.

-అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్‌లో భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులకు అధికారం ఉండేది కాదని పేద రైతులు సివిల్ కోర్టులకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ, గెట్టువంచాయతీలు తదితర భూసమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఏజెన్సీ చట్టాలకు లొబడి ఈ చట్టం వర్తిస్తుందన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆర్డీవో కృష్ణవేణి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఏడి ల్యాండ్ సర్వే నర్సింహమూర్తి, ఏడిఏ శ్రీనివాసరావు, డిపిఒ హరిప్రసాద్, తహశీల్దారు విజయ, ఎంపిడివో విజయలక్ష్మి, ఏవో రాంజి, పిఎసిఎస్‌సి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్, సూరం సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటపతి, వీరస్వామి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నేటి రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో కదలండి

## -నాగెల్లి వెంకటనారాయణగౌడ్

నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నేడు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నర్సంపేట పట్టణం నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో కదలి రావాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గతంలో ఎన్నడు లేని విధంగా కనివిని ఎరుగని రీతిలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నో త్యాగాలకు ఓర్చి కేసిఆర్ స్వరాష్ట్రాన్ని సాధించారని అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో సస్యశ్యామలంగా ఉంటే అడ్డగోలు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ పదహారు నెలలు దాటిన హామీల అమలులో విఫలమైందన్నారు. నాడు బిఆర్ఎస్ పాలనలో సుభిక్షంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు అగాదంలోకి పోయిందన్నారు. అనతి కాలంలోనే రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పాలనను వ్యతిరేకిస్తున్నారని మళ్లీ కేసిఆర్ రావాలి అంటూ నినాదాలు చేస్తున్నారన్నారు. భారీ బహిరంగ సభకు నర్సంపేట పట్టణం నుంచి 5వేల మంది తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తామన్నారు. కార్యకర్తలు, నాయకులు, స్వచ్ఛందంగా సభకు బయల్దేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పర్యవేక్షణలో సభకు అన్ని ఏర్పాట్లు జరిగాయని అన్నారు.



బహిరంగ సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, చల్లప్యాకెట్లు, వైద్య సదుపాయంతో పాటు వాహనాలు నిలిపేందుకు రూట్ మ్యాపులు ఏర్పాటు చేశారని రాష్ట్ర నలు దిక్కుల నుంచి వచ్చే బిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉండేదుకు పెద్ది సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. నర్సంపేట పట్టణం నుంచి అధిక సంఖ్యలో కదలి సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్నదాతలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులను తహసీల్దార్ ముప్పు కృష్ణ ఆదేశించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శనివారం మండల వ్యవసాయ అధికారి బి.రజిత అధ్యక్షతన యాసంగి వరి ధాన్యం కొనుగోలు 2024- 25 సంవత్సరంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే అన్నదాతలు ప్రభుత్వం సూచించిన విధంగా 17 శాతం మ్యాశ్చరి వచ్చే విధంగా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టిన తర్వాతనే కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని ఆయన రైతులను కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని




ఆరబోసే విలుకాదని దీంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఆయా కేంద్రాల వద్ద పరదాలు మంచినీరు టెంట్, కుర్చీలు, తూర్పాల పట్టే యంత్రాలు, రిజిస్టర్లు, మ్యాశ్చరీ యంత్రం అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. అన్నదాతలకు ఎలాంటి ఆటంకం, జాప్యం జరుగకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు నేరుగా రైతు అందించిన ఖాతాలోకి జమయ్యే విధంగా చూడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్‌మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల అన్నదాతలు, ధాన్యాన్ని వారి వ్యవసాయ భూమిలోనే ఆరబెట్టుకోవాలే తప్పా రహదారులపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణం కాకూడదని ఆయన కోరారు. పలుమార్లు వరి ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటను రహదారులపై ఆరబోయడం వల్ల ప్రమాదాలు జరిగి కొంత మంది ప్రాణాలు కోల్పోగా మరికొంత మంది మంచానికే పరిమితమైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులకు ఎప్పటికప్పుడు రహదారులపై ధాన్యం ఆరబోయకూడదని అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య ఏపిఎం సునిత, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు జూనియర్ సివిల్ జడ్జికి ఘనంగా వీడ్కోలు

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్26,ప్రభాతవార్త:



మహబూబాబాద్ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించి మల్కాజిగిరికి బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జి తిరుపతికి న్యాయశాఖ ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ తిరుపతి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తూ జిల్లాలోని మరో రెండు కోర్టులకు ఏకకాలంలో అదనపు బాధ్యతలు నిర్వహించి రెగ్యులర్ కోర్టులోనే గాక లోక్‌అదాలత్‌లో వేలాది కేసులు పరిష్కరించి తనకంటు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ బదిలీపై వెళ్లే కోర్టులో కూడా ఎక్కువ కేసులు పరిష్కరించి న్యాయశాఖకు పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శాలిని సాకెళ్లి, కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్, సూపరింటెండెంట్లు అనిల్, వెంకన్న, అమరేందర్, శ్రీనివాస్, పొలెపల్లి శ్రీనివాస్, ముబీన్ అహ్మద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డియంహెచ్‌వోను సన్మానించిన గెజిటెడ్ అధికారుల సంఘం

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్26,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ భూక్య రవిరాథోడ్‌ను శనివారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలోని గెజిటెడ్ అధికారులందరూ వారి సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ముందువరుసలో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి కొప్పు ప్రసాద్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటి పారామెడికల్ అధికారులు లవరం, వాల్య, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు ముస్తాబైన నర్సంపేట

నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో జరిగే రజతోత్సవ బహిరంగ సభకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తు తరలివెళుతున్నారని నర్సంపేట పట్టణం మొత్తం తోరణాలు, జెండాలతో గులాబీమయం అయిందని తెలిపారు. రేపు ఉదయం అమరవీరుల స్థూపం దగ్గర జరిగే పార్టీ జెడా ఆవిష్కరణలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బీఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి నాయిని వేణుచందర్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.



# బిఆరెస్ పదేళ్ల పరిపాలనలో అభివృద్ధి శూన్యం

## బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బి ఆర్ ఎస్ తమ పదేళ్ల పరిపాలనలో ఉద్యమం పేరుతో దోచుకున్నారు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు.శనివారం వరంగల్ లోని ఒక ప్రైవేట్ వేడుకల మందిరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బి ఆర్ ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలు చేశారు తప్ప అభివృద్ధి చేయలేదని వరంగల్ కు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు.అందుకే వరంగల్ నగరంలో సభ పెడితే ఫెయిల్ అవుతుందని కరీంనగర్, సిద్దిపేట బార్డర్లో పెట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.గప్పలు కొట్టే పిట్టలదొర మళ్లీ వస్తున్నాదని ఓరుగల్లు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఎల్కతుర్తిలో సభ పెట్టి చలో వరంగల్ అని పిలుపునియ్యడం సిగ్గుచేటని అన్నారు.వరంగల్ కు మాస్టర్ ప్లాన్ అమలుచేయకుండా పదేండ్లు అభివృద్ధిని అడ్డుకొని 50 ఏళ్లు నగరాన్ని వెనక్కి నెట్టిన నీచపు చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ప్రతి ఏడాది వరంగల్ కు 300 కోట్లు ఇస్తామని ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు.కాకతీయుల ఘన చరిత్ర కలిగిన ఓరుగల్లు మహానగరాన్ని చిన్నచూపు చూసిన పార్టీ బి ఆర్ ఎస్ అని సిద్దిపేటను అభివృద్ధి చేసుకోవడం కోసం వరంగల్ నిధులను మళ్లించిన దరిద్రపు పార్టీ కూడా బి ఆర్ ఎస్ అని ఉమ్మడి వరంగల్ ను 6 ముక్కలు చేసి, నగరాన్ని రెండు ముక్కలు చేసిన నీచపు చరిత్ర ఆ పార్టీదేనని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ మంజూరు చేసిన భూసేకరణ చేయకుండా అడ్డుకున్న పార్టీ కూడా బి ఆర్ ఎస్ నని సైనిక్ స్కూల్, హెచ్ ఆర్ డి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలకు భూమి కేటాయించకుండా అడ్డుకున్నది వల్లే నని వరంగల్లోని వ్యాపారులను అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన పార్టీ బిఆర్ఎస్ ఏ ముఖం పెట్టుకొని వరంగల్ సమీపంలో సభ పెడుతున్నారో వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధులు ఆడెపు వెంకటేష్, శ్రీరంగం సాగర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమాల గడ్డ వరంగల్ అడ్డ

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి......

### మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు...

*ప్రభతవార్త ఎల్కతుర్తి*

సభా స్థలాన్ని పరిశీలనకు విచ్చేసిన హనుమకొండ జిల్లా అధ్యక్షుల దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ప్రెస్ మీట్ లో పాల్గొనిఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ వరంగల్ అంటే ఉద్యమాల గడ్డ తెలంగాణ అడ్డ ఎలుకతుర్తిలో 25 సంవత్సరాల పండుగను ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకమని అన్నారు. తెలంగాణ రైతుల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టింది కెసిఆర్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇచ్చింది కెసిఆర్ . కల్యాణ లక్షి ్మ పథకం ఇచ్చింది కేసీఆర్ అని మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయి.కొత్త పథకాలు అమలు చేయలేకపోతున్న అసమర్థుల ప్రభుత్వం అన్నారు . కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారం చేపట్టి ంది 100 రోజుల్లో పథకాలు అన్ని అమలు చేస్తామని దొంగ హామీలు ఇచ్చి 15 నెలలు గడిచినా కూడా అమలు చేయకుండా మొద్దు నిద్ర పోతుందని ద్వాజ మెత్తారు. కొన్ని పథకాలు అరకొర అమలు చేసి చేతులు దులుపుకుందని అన్నారు కాంగ్రెస్ మాటల ప్రభుత్వంగా మారిందని ప్రభుత్వం కాదు ఈ గులాబీ పండుగకు రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా తరలిరావాలని కోరుతున్నాను అని అన్నారు లక్షలాదిమంది రాబోతున్న ఈ సభకు అన్ని వసతులు ఏర్పాటు చేశాము ఆరు నూరైనా నూరు ఆరైనా మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు వాలంటీర్లు క్రమశిక్షణతో ట్రాఫిక్ గ్జామ్ కాకుండా చూసుకోని సక్సెస్ అయ్యే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త చూసుకొని సభా వేదికకు సరైన టైంలో రావాలని సూచించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించి మహిళలకు పురుషులకు టాయిలెట్ సౌకర్యం ఎమర్జెన్సీ తాత్కాలిక అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా రజతోత్సవ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారుఅనంతరం పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత కేసిఆర్ కి దక్కింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మన కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ కడారి రాజు గోల్లే మహేందర్ గుండేటి సతీష్ నేత కొమ్మిడి మహిపాల్ రెడ్డి గోడిశాల వినయ్ గౌడ్ జూపాక జడ్సన్ సాతూరి శంకర్ మదార్ గోడిశాల విక్రమ్ గౌడ్ పెండ్యాల సుదర్శన్ దుగ్యాని సమ్మయ్య సాతూరి చంద్రమోళి కుర్ర సాంబమూర్తి గౌడ్ వేముల సమ్మయ్య ప్రేమ్ సాగర్ రావు వేముల శ్రీనివాస్ కోరే రాజ్ కుమార్ దేవేందర్ రావు ప్రహల్లాద రావు బాబురావు డుకిరే రాజేశ్వర్ రావు బోయినపల్లి రాజేశ్వరరావు హింగే భాస్కర్ రాజేశ్వరరావు బోల్ల శీను చిట్టి గౌడ్ మాజీ ఎంపీటీసీ యశోద రాజేశ్వరరావు డెంగు రమేష్ దుగ్యాన్ని సమ్మయ్య మాజీ ఎంపిటిసి చెవుల కొమురయ్య బొంకురి కార్తీక్ నవీన్ సందెల నరేష్ అనిల్ మురళి మహిళ నాయకులు మునిగడప లావణ్య బొంకురి రజిత తంగెడ అనిత మేరీ కృష్ణవేణి భాగ్య రమ పాల్గొన్నారు



# వేసవి శిక్షణ క్రీడల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయండి

## బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

## స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనుల పరిశీల

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణ లో భాగం గా క్రీడల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఇండోర్ స్టేడియం తో పాటు స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులను కమిషనర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్థవంతం గా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మే 1 నుండి ప్రారంభమయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సమర్థవంతం గా నిర్వహించాలని క్రీడాకారుల కు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని 6 వివిధ రకాల క్రీడాంశాల్లో సుమారు నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వనున్న నేపథ్యం లో అందుకు అవసరమైన క్రీడా సామాగ్రి తో పాటు ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి కనీస మోలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం ఇదే ఆవరణలో నూతనం గా నిర్మిస్తున్న స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించి పనుల్ని యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసి సాధ్యమైనంత తొందరగా అందుబాటులోకి తేవాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవి కుమార్ మాధవి లత డి ఈ లు కార్తీక్ రెడ్డి రాజ్ కుమార్ ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ స్టేడియం సిబ్బంది భారత్ తదితరులు పాల్గొన్నారు.






# బల్దియా ఛాంబర్ లలో వసతులను పునరుద్ధరించండి

## బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

## ప్రధాన కార్యాలయం లో గల పాత భవనం లోని ఛాంబర్ లలో క్షేత్ర స్థాయి పరిశీలన

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బల్దియా ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాల ఛాంబర్ లలో దెబ్బతిన వివిధ వసతులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని పాత భవనం లోగల వివిధ విభాగాల



ఛాంబర్ లను కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయి లో పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరుగుదొడ్లు నీటి సరఫరా ను పునరుద్ధరించడం దెబ్బతిన్న కుర్చీలు టేబుల్స్ స్థానం లో కొత్తవాటిని సమకూర్చడం ఎలక్ట్రికల్ సంబంధ సమస్యల ను పరిష్కరించడం అవసరమున్న ప్రాంతాల్లో కంప్యూటర్ ల ఏర్పాటు తదితర సమస్యలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేసేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి జేఏఓ లు సరిత జగదీశ్వరి సూపరిండెంట్ రావుల ఆనంద్ ఏఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గతిని మార్చే రజితోత్సవం

## కాంగ్రెస్ పాలనకు చరమ గీతం

## మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్

*భీమదేవరపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

రజితోత్సవ సభ తెలంగాణ గతిని మార్చేస్తుందని సీనియర్ బిఆర్ఎస్ నాయకులుమాజీ జడ్పిటిసి వంగ రవీందర్ జోష్యం చెప్పారు. శనివారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోనే రజితోత్సవ సభ నిలిచిపోతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ పార్టీగా పుట్టి తెలంగాణ ప్రజల కష్టాలను కడతేర్చేందుకు రాజకీయ పార్టీగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో దేశంలోనే ఉన్నత స్థానంలో నిలిచేందుకు కెసిఆర్ కృషి ఉందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కాల రాసి చరమ గీతానికి సిద్ధంగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా కెసిఆర్ వైపే చూస్తు న్నారని అన్నారు. తెలంగాణ ప్రజలు పెద్ద దిక్కును దూరం చేసుకున్నామని ఆవేదన చెందుతున్నారని ఈ రజితోత్సవ సభ తో ఆత్మీయంగా దగ్గరవుతున్నారని అన్నారు. కెసిఆర్ అభిమానులు రజితోత్సవ సభలో హాజరు కావడానికిస్వచ్ఛందంగా సిద్ధమై ఎదురుచూస్తున్నారని అన్నారు. రజితోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



జనగామ వార్త

# ధాన్యం కొనుగోల్లో ఆలస్యం వద్దు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీల

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

*జనగామ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*



జనగామ మండలం..వడ్లకొండ, శామీర్ పేట్ లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ..కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్బంగాజనగామ మండలం శామీర్ పేట కి చెందిన నర్సింగ్ రావు అనే రైతుకు కలెక్టర్ స్వయం గా ఫోన్ చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో... ధాన్యం అమ్మినందుకు .. ఆ డబ్బులు అతి త్వరగా తన ఖాతా లో జమ అయినందుకు ..రైతు స్పందన ను అడిగి తెలుసుకున్నారు .ఎప్పుడు ఈ సెంటర్ కి ధాన్యం తీసుకొచ్చారు .. ఎప్పుడు అమ్మారు అని.. నగదు ఎప్పుడు మీ ఖాతా లోకి జమ అయ్యాయి అని రైతు మాటల్లో కలెక్టర్ తెలుసుకున్నారు . అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో నే రైతులు ధాన్యం అమ్మి .. మద్దతు ధర పొందాలని... బయట దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గాం మృతులకు మెల్బోర్న్ లో నివాళులు

*ప్రభాతవార్త ప్రతినిధి జనగామ:*



కాశ్మీర్ పెహల్గాం లో తీవ్ర వాదుల దుశ్చర్యను ఖండి స్తూ ఆస్ట్రేలియా ఫెడరేషన్ స్క్వేర్ లో భారతీయులు మువ్వన్నెల పతాకంతో అమరులకు నివాళులర్పిం చారు. పర్యాటకులపై తీవ్రవాదుల దాడిని తీవ్రంగా పరిగణిం చాలని కోరారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పురావృతం కాకుండా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మెల్బోర్న్ తెలుగు సంఘం ప్రతినిధి జనగామ వాసి చింతల శ్రీనివాస్, శివకుమార్, గురుప్రీత్ వర్మ, శ్రీ దుర్గా టెంపుల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రదీప్ శర్మ, జోషి, హర్‌ప్రీత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసు నిందితుడు అరెస్టు

*పాలకుర్తి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*




కొడకండ్ల మండలం రేగుల తండాలో ఈనెల 20న గుగులోతు శ్రీనును అదే తండాకు చెందిన జైత్రం దారుణంగా హత్య చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా.. ఆయా కేసు వివరాలు శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్లో సిఐ మహేందర్ రెడ్డి వెల్లడించారు. మృతుడు శీనుకు జైత్రకు గత కొన్నేళ్లుగా భూతగాదాలతో పాటు ఇతర కారణాలతో మనస్పర్ధలు ఉన్నాయని, ఎడ్లను జైత్రం స్థలంలో కట్టేయగా.. ఇటీవల ఈ విషయంపై ఇద్దరి మధ్యన మరోసారి ఘర్షణ చోటుచేసుకుందన్నారు. దీంతో పగ పెంచుకున్న జైత్రం ఎలాగైనా సీను ను హతమార్చాలని పన్నాగం పన్నినట్లు తెలిపారు. 20 న ఆదివారం రాత్రి ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా ఆటోలో వచ్చి కత్తితో దాడికి పాల్పడగా శరీరంపై తీవ్ర గాయాలతో అక్కడికక్కడే శ్రీను మృతి చెందాడు. అనంతరం కుమారుడు వెంకన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శనివారం నిందితుడిని పట్టుకుని విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టారు. హత్యకు ఉపయోగించిన ఆటో, కత్తిని స్వాధీనం చేసుకున్నారు. రిమాండ్ కు పంపించామని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా కేసు చేదించిన పాలకుర్తి, కొడకండ్ల పోలీసులను డిసిపి రాజమహేంద్ర నాయక్ అభినందించారు.

## పిల్లలు మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

*తరిగొప్పుల ఏప్రిల్ 26, ప్రభాత వార్త :*



ఈ వేసవి సెలవు దినాలలో పిల్లలు చెడు అలవాట్లకు లోను కాకుండా అబ్దుల్ నాగారం ప్రాథమిక పాఠశాలలో ఆచరణ చారిటబుల్ ట్రస్ట్, అగ్రి ఫౌండేషన్, యువసేన సహకారంతో రెండు రోజుల సమ్మర్ క్యాంపు శనివారం ప్రారంభించారు. క్యాంపు ప్రారంభోత్సవానికి సీడ్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పిల్లలను చైతన్య పరచటానికి ,వారి వికాసానికి, పిల్లల్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు విచ్చేసిన క్యాంపు అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు రోజుల అవగాహన కార్యక్రమానికి తల్లిదండ్రులు పిల్లలను హాజరు పరిచి వారి మనోవికాసానికి దోహదపడాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల వీరస్వామి, సుభిక్ష అగ్రి పౌండేషన్ ఉమేష్, ఉపాధ్యాయులు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు బిఆర్ఎస్ లో చేరిక

*రఘునాథపల్లి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:*



రఘునాథపల్లి మండలం లోని వెల్ది గ్రామానికి చెందిన సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పెండ్లి మల్లా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనె యాదవ రెడ్డి వారి అనుచరులు స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య వారికి పార్టీ కండువా కప్పి బీ ఆర్ ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు . అనంతరం డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ రాబోవు కాలంలో మీ అందరికీ తగు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీలో సముచిత స్థానం కల్పించి కమిటీకి రెప్పలా కాపాడుకుంటాను అని అన్నారు. రఘునాథ్ పల్లి మండల ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షా స్వాముల ప్రత్యేక పూజలు

*నర్మెట్ట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :*



నర్మెట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో హనుమాన్ దీక్ష స్వాములు శని త్రయోదశి ని పురస్కరించుకొని శనివారం ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చనలు, చంద్రాభిషేకాలు, ఆకు పూజలు, వడమాలలతో స్వామివారిని అలంకరించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని 69 మంది స్వాములు గురుస్వామి ఆమిడుపు లక్ష్మయ్య ఆధ్వర్యంలో పూజల్లో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అర్చకులు ప్రయాగ నాగభూషణ శర్మ, దీక్ష స్వాములు, భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులు వివరాలు అందించాలి

*నర్మెట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*



నర్మెట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు అందించాలని క్లస్టర్ ఇంచార్జ్ పి ఆర్ ఏ ఈ ప్రదీప్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మంజూరైన ఇండ్ల లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న జాబ్ మేళా

*జనగామ టౌన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈనెల 29న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి. సాహితీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయము జనగామ జిల్లా వారి ఆధ్వర్యంలో ఈనెల 29 మంగళవారం నాడు ముత్తూట్ మైక్రో ఫిన లిమిటెడ్ కంపెనీలో ప్లేస్మెంట్స్ రిలేషన్షిప్ మేళా నిర్వహించబడును అని, ఈ దిగువ తెలుపబడిన ఆఫీసర్ కొరకు ఇంటర్వ్యూలు జరగుతాయి. అర్హత, ఆసక్తి గల జనగామ జిల్లా , ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూములతో పాటు, విద్యార్హత సర్టిఫికట్స్ జిరాక్స్ కాపిలతో ఉదయం 10.30గం.లకు ఈ నెల(మంగళవారం) రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశపు గది ఎస్ 8 లో జరుగు జాబ్ మేళాకు హాజరు కాగలరని జిల్లా ఉపాధి కల్పనా అధికారి సాహితి కోరుతున్నారు. మరిన్ని వివరాల కొరకు జె.గీత , సీనియర్ అసిస్టెంట్, సెల్ నెంబర్ .7995430401, సంప్రదించగలరనీ కోరారు.

## కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

*పర్వతగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి ధయాకర్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో కేవిపిఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారం షరీఫ్‌లో దళిత మహిళ అయినటువంటి ఒగ్గు కౌశల్య దర్గా సమీపంలో చిన్న వ్యాపారం చేస్తూ జీవనం సాగించేది ఇది చూసి ఓర్వలేని ఎండి.రహీమ్‌నిషాబేగం, ఎండి సర్మిన్ అనే వ్యక్తులు కౌశల్యపైద ఆడి చేసి మాదిగ.... అని చెప్పారాని బాషలో దుర్భాషలాడడం తన వ్యాపార సామాగ్రం ద్వంసం చేసి ఆమెపై దాడి చేశారని దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కౌశల్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరకంటి రామచందర్, అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు గడ్డం యాకయ్య, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

*పర్వతగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



మండలంలోని జమలాపురం గ్రామంలో కడివెండి మహేష్ తండ్రైన కడవెండి బ్రహ్మాచారి అనారోగ్యంతో మృతిచెందగా వారి ప్రార్ధీవదేహానికి జమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్యయాదవ్ పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన సదయ్య, గోదారి యాకయ్య, వేమునూరి రమేష్, బైరబోయిన సంతప్, వేమునూరి సదానందం, గూడూరి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ ఉగ్రదాడిని ఖండించండి

## -మృతిచెందిన

## కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



జమ్మూ కాశ్వీర్‌లోని పహల్గామ పర్యటక ప్రాంతంలో జరిగిన ఉగ్రమూకల దాడిని బిఆర్ఎస్ నాయకులు ఖండఖండించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో మౌనం పాటించి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ వైఫల్యంతో ఈ ఘటన జరిగిందని నిగ్గు వర్గాలు హెచ్చరించిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి రాజీనామా చేయాలని మృతిచెందిన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకలించి అంతమొందిస్తామని బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి చెప్పుతూ రాజకీయ లబ్ధికే వాడుకుంటుందని తప్ప ఆచరణలో సాధ్యం కావడం లేదని గతంలో జరిగిన పుల్వామా దాడి నుండి నేటి వరకు దేశంలో అనేక చోట్ల ఇలాంటి మారణ హోమాలు జరగటమే నిదర్శనమని అన్నారు. దేశ భద్రత కోసం ఉగ్రవాదం అంతమొందించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఉంటుందని అన్నారు. బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, సీనియర్ నాయకులు రామారావు, మాజీ కౌన్సిలర్లు బండి రమేష్, మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి, వాసం సాంబయ్య, దేవోజు సదానందం, పెండెం వెంకటేశ్వర్లు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పుల్లూరి స్వామి, వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, సంపంగి సాలయ్య, పెరమాండ్ల రవి, రావుల సతీష్, రాయరాకుల సారంగం, రచ్చ రఘు, కొంకస కుమార్, రుద్రారపు పైడయ్య, గుండెబోయిన కోటి, పోతరాజు, బాబుగౌడ్, సంఘం అధ్యక్షుడు గిరగాని సాంబయ్య, నాయకులు పైసా ప్రవీణ్, తోట సదానందం, గోనెల కర్ణాకర్, మద్దెల సాంబయ్య, బోలే పాషా, రాపోలు రాములు, రాపోలు శ్రీను, రాపోలు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## రజతోత్సవ సభకు జనం భారీగా తరళింపు

### -యూత్ అధ్యక్షుడు రమేష్

చెన్నారావుపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు మండలం నుండి ప్రజలను భారీగా తరళిస్తున్నామని ఆ పార్టీ యూత్ అధ్యక్షుడు మూడు రమేష్‌నాయక్ అన్నారు. నేడు వరంగల్ పట్టణ సమీపంలో జరుగబోయే మహాసభ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిష్టానం ఈ మహాసభను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఇన్ని రోజుల పాటు గ్రామాల్లో ప్రజల నుండి మంచి స్పందన లభించిందన్నారు. ఇదే స్పూర్తితో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో తరళివెళ్లి విజయవంతం చేయాలన్నారు.

## రైతులకు గిట్టుబాటు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఖానాపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ అయోధ్యనగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తాము ఆరు గాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని అందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధర చెల్లిస్తోందని దీంతో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్‌ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడి కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్‌ను పొందాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని, అందుకే రాష్ట్రంలోని రైతులందరికి రెండు లక్షల లోపు ఉన్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరు అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానిక అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్‌నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న, సొసైటి డైరెక్టర్ జాడి అచ్యుత్, మాజీ వార్డు మెంబర్ పొగుగోటి ప్రవీణ్‌రావు, బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య, కదులు సమ్మయ్య, బొంపల్లి అనిల్‌రావు, కొండి రాజు, సీనియర్ నాయకులు, ఇరుకు ప్రభాకర్‌రావు, ఇరుకు సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరళాలి

దుగ్గొండి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



నేడు జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో తరళాలని బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తోటకూరి రాజు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరళి వెళ్లాలన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరవుతారన్నారు.

## మేడే స్పూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా పోరాడుదాం

నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మేడే స్పూర్తితో పనిగంటల పెంపుకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాడుదామని ఏఐఎఫ్టియు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెం మల్లేశం అన్నారు. కేంద్రంలోని మోడి బిజెపి సర్కార్ కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేస్తూ పనిగంటల కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్‌లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. నేడు దేశంలో అసంఘటితరంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కనీసం పని భద్రత ఎలాంటి సౌకర్యాలు లేవని, అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు నికృష్టమైన జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుందని కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. నేడు దేశంలో ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో అమాయక సంపదను అంబానీ ఆదానీలకు దోచిపెట్టడానికి బిజెపి సర్కార్ పూనుకున్నదని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దేశ సరిహద్దులలో ఉంచాల్సిన భద్రత దళాలను ఆపరేషన్ గ్రీన్ హంట్ పేరుతో ఆదివాసీలు మావోయిస్టులపై ఉపయోగించడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, సాంబయ్య, సూరయ్య, రమేష్, రణదీర్, కుమారస్వామి, కుమార్, వెంకన్న, నరేష్, చంద్రయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు

నెక్కొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



నెక్కొండ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భాగ్యలక్ష్మి గ్రామఖ్య సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయం చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి సీహెచ్ కృష్ణమీనాన్‌రావు, ఏఈవో వసంత, సీసీ రవీందర్, వీవో జీ.సునిత, వీవోఏ సతీష్‌కుమార్, సభ్యులు డీ.సమత, బీ.సరిత, రైతులు దాడువాయి హమాలీ సోదరులు పాల్గొన్నారు.

## రైతులు దూరప్రాంతాలకు వెళ్లి సరుకులను అమ్మితే రవాణా ఖర్చులు

దుగ్గొండి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటను దూర ప్రాంతాలకు తీసుకెళ్లి సరుకులను అమ్మితే రవాణా ఖర్చులు అధికమవుతాయని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు గ్రామంలో శనివారం ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను అమ్మితే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన సరుకు మద్దతు ధర ఉంటుందన్నారు. ప్రతి రైతు అందుబాటులో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్, సీసీ బాబు, ఏఈవో రాజేష్, మార్కెట్ డైరెక్టర్ రామారావు, పశువుల సదానందం, తోటగిరి కవిత, దండు కవిత, దుడ్డె కవిత, కక్కెర్ల అఖిల, కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి అనిల్, సీఏ రమాదేవి, రమేష్, రాజేష్, బండారి ప్రకాష్, కృష్ణ, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## అడవిరంగాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

దుగ్గొండి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో శనివారం ఎంపిడివో డా.లెక్కల అరుందతి ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# యువత జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ముఖ్య అతిథులుగా మంత్రి దుద్దిల్ల**

**శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య**



*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:* భూపాలపల్లి నియోజకవర్గ యువత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపరంగా టాస్క్ సంస్థ ద్వారా మెగా జాబ్ మేళా జిల్లా కేంద్రంలోని పుష్ప గార్డెన్లో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 78 కంపెనీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి వస్తున్నాయని భూపాలపల్లి నియోజకవర్గ యువత జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఇప్పటివరకు యువత 9,000 మంది ఆన్లైన్ ఎన్రోల్మెంట్ చేసుకున్నారని ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి ఎన్రోల్మెంట్ చేసుకొని నేరుగా జాబ్ మేళాలో పాల్గొనాలని యువతకు పిలుపునిచ్చారు. గ్రామాల నుండి తరలివస్తున్న నిరుద్యోగ యువతకు ఆయా పంచాయతీలలో పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్థాయి అధికారులు, నాయకులు రవాణా సౌకర్యం కల్పించి టిఫిన్ మరియు భోజన వసతి కల్పిస్తున్నట్లు ఈ జాబ్ మేళాలో జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అధికారి యంత్రాంగం సహకరిస్తుందని. రాష్ట్ర ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత సుమారు 58 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని ఇంకా నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలని , ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథులుగా ఐటి శాఖ మరియు శాసనసభ వివరాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, టాస్క్ సీఈవో ప్రదీప్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఈ జాబ్ మేళా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో కాలిన ఇల్లు

**అపన్న హస్తం కోసం వృద్ధుల ఎదురుచూపు**



*చిట్యాల, ఏప్రిల్ 26 ప్రభాత వార్త :* మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన మురహరి రాజయ్య పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూ ట్ తో దగ్ధమై ంది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి గ్రామానికి చెందిన మురహరి రాజయ్య, అతని భార్య పూరింట్లో జీవిస్తున్నారు. రాజయ్య అనే వృద్ధ దు గత పదేళ్లుగా పక్షవాతంతో మంచాన పట్టాడు. కూలి పని చేసుకుంటూ అతని భార్య భర్త రాజయ్యను పోషించుకుంటూ పొట్ట పోసుకుంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ భవించి పూరిళ్ళు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు రాజయ్యను బయటికి తీసుకొచ్చారు. ఇల్లు దగ్ధం కావడంతో వృద్ధ దంపతులు నిరాశ్రయులయ్యారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకొని తమకు గూడు ఏర్పాటు చేయాలని వృద్ధ దంపతులు అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఎమ్మెల్యే స్పందించి, వృద్ధ దంపతులకు గూడు నిర్మించాలని గ్రామస్తులు రాజిరెడ్డి, ముల్కోజు సమ్మయ్య, సమ్మిరెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి మాజీ సర్పంచ్ భాస్కర్ లు కోరుచున్నారు.

## నేటి భారీ బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్**



*చిట్యాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:* ఉమ్మడి వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో లో ఆదివారం తలపెట్టనున్న బి ఆర్ ఎస్ రజితోత్స వ భారీ బహిరంగ సభకు మండల శ్రేణులు, నాయకులు కార్యకర్తలు, తెలంగాణ ప్రజలు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రతి కార్యకర్త కదం తొక్కి పార్టీతో కలిసి రావాలని కోరారు. గత పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ సుస్థిర పాలనను అందించారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమనీ జోష్యం చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఇదే వేదిక నుండి ప్రారంభమవుతుందని చెప్పుకొచ్చారు. ప్రజా సంకట పాలన చేస్తున్న కాంగ్రెస్ కు రానున్న కాలంలో తెలంగాణ ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెప్పే అవకాశాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీ తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని రవీందర్ పిలుపునిచ్చారు.

## ఏరియా వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీగా దాసరి శ్రీనివాస్



*భూపాలపల్లి, ఏప్రిల్26, ప్రభాతవార్త* సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి భూపాలపల్లి వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీగా దాసరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. పట్టణంలోని కోమురయ్య భవన్లో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకు న్నారు. అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా అబ్దుల్ ఖాదర్, సేఫ్టీ కమిటీ మెంబర్లుగా జి కోమురయ్య, వెల్డర్ రమేష్, ఎలక్ట్రిషియన్ పిల్లి రవి, ఫిట్టర్ కరుణాకర్, ఆటో మెకానిక్ జి శ్రీనివాస్, టర్నర్ గరిగ రమేష్‌లను ఎన్నుకున్నారు. అసిస్టెంట్ బ్రాంచీ సెక్రటరీ జి శ్రీనివాస్, ఎం విజేందర్, ఇంచార్జీ ఎం రవికుమార్ పాల్గొన్నారు.

## ఉగ్రవాడిలో మరణించిన మృతులకు ఘన నివాళి

*గణపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త* ఉగ్రదాడిని దేశవ్యాప్తంగా అందరూ ఖండించాలనిఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగామృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎస్సీ ఎస్టీ స్టేట్ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, కొనిరెడ్డి వెంకటరా మిరెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు దూడపాక దుర్గయ్య దూడపాక అఖిల్ చిలువేరు ఉదయాకర్ పోశాల మహేష్ మూల రఘు తిక్క రాధాకృష్ణ రత్నం కృష్ణ శనిగరపు ఆనందం శ్రీకాంత్ ఎస్ కే యూసఫ్ శ్రీనివాస్ రామకృష్ణ కొమురయ్య సామెల్ సంపత్ సురేష్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రత చట్టం అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలి

**జాతీయ సమావేశంలో టీఎస్‌జేయూ నేతలు**

*భూపాలపల్లి, ఏప్రిల్26, ప్రభాతవార్త*



దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు భద్రత చట్టం అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశంలో పలువురు నాయకులు సూచించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని బికనేర్ పట్టణంలో ఈనెల 26, 27 తేదీలలో జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. మొదటి రోజు జరిగిన సమావేశంకు జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ, జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టులు గత దశాబ్దకాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. విధి నిర్వహణలో భాగంగా వారిపై అనేక దాడులు జరుగుతున్నాయని, భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని సమగ్ర భద్రతా చట్టంను తీసుకురావాలని కోరారు.

## భారత్ సమ్మిట్‌లో గళం విప్పిన కార్మిక నేత

*భూపాలపల్లి, ఏప్రిల్26, ప్రభాతవార్త*




హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో శనివారం జరిగిన భారత్ సమ్మిట్ 2025కు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి జనక్‌ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో పాల్గొనటం ఎంతో గర్వకారణమని, కొత్త బహుళపాక్షికతను ఆవిష్కరించటం అనే అంశంపై నిర్వహించిన శక్తివంతమైన ప్యానల్ చర్చలో భాగస్వామిగా ఉండటం సంతోషం కల్గించిందన్నారు. ఈ కార్యక్రమంకు ప్రపంచంలోని 100కు పైగా దేశాల నుండి ప్రతినిధులు హాజరై మారుతున్న ప్రపంచ వ్యవస్థలో గ్లోబల్ గవర్నెన్స్ పాత్రపై సమగ్ర చర్చలు నిర్వహించారని వివరించారు. ఈ సమ్మిట్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మరియు ఇతర మంత్రులతో కలసి ప్రపంచ రాజకీయ మార్పులపై, భారతదేశం చేపడుతున్న నాయకత్వ పాత్రపై అభిప్రాయాలు పంచుకున్నట్లు వెల్లడించారు. సమ్మిట్‌లో ప్రపంచ మాందలిక వేదికపై మన దేశం గొప్ప సామర్థ్యం, సహకార దృక్పధంను ప్రదర్శించేందుకు ఒక కీలకమైన మైలురాయిగా నిలిచిందని, ప్రపంచ అభివృద్ధిలో భారతదేశ పాత్రను కొత్త దశలకు తీసుకెళ్లేందుకు ఉపయుక్త వేదికగా నిలిచిందని జనక్‌ప్రసాద్ నమ్మకం వ్యక్తం చేశారు.

## నేటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతి**



*చిట్యాల, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :* కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు ఆదివారం నిర్వహించనున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి అన్నారు. శనివారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిర్ల శ్రీధర్ బాబుల సౌజన్యంతో జాబ్ మేళను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించక మోసం చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు లక్ష ఉద్యోగాలను భర్తీ చేసిందని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. దరఖాస్తులు చేసిన నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరై ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 :00 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తిరుపతి చెప్పారు. నిరుద్యోగ యువతి, యువత సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## రాష్ట్ర కార్యదర్శిగా కుడుదుల వెంకటేష్



*భూపాలపల్లి, ఏప్రిల్26, ప్రభాతవార్త* తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కుడుదుల వెంకటేష్ ఎన్నుకున్నారు. ఈనెల 21, 22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగిన 4వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడుదుల వెంకటేష్‌కు రాష్ట్ర కమిటీలో స్థానం లభించింది. అదే విధంగా కౌన్సిల్ మెంబర్లుగా ఆకుల శ్రీనివాస్, బండారి లావణ్య, కుమ్మరి బాబు నియామకం అయ్యారు.

# ఘనంగా బొడ్రాయి పండుగ వార్షికోత్సవాలు

బయ్యారం,ఏప్రిల్26,ప్రభాతవార్త: మండలంలోని కొత్తపేట, గంధంపల్లి గ్రామాల్లో బొడ్రాయి దేవతలను ప్రతిష్ఠించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా శనివారం గ్రామస్థులు బొడ్రాయి పండుగ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్‌లు ముత్యాలమ్మ ఆలయాన్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. బొడ్రాయి జలాభిషేకానికి గ్రామంలో పెద్దఎత్తున ఆడపడుచులు, మహిళలు బొడ్రాయి దేవతకు



జలాభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, గ్రామదేవతల ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సంమృద్ధిగా పండి ప్రజలందరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మండలంలో మట్టి, ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి

**-కలెక్టర్‌కు వినతిపత్రం**

**అందజేసిన ప్రెస్‌క్లబ్ సభ్యులు**

బయ్యారం,ఏప్రిల్26,ప్రభాతవార్త: మండలంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మండల ప్రజలు వస్థలు పడుతుండడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు మండలంలో అక్రమ మట్టి, ఇసుక రవాణా మాఫియాపై చర్యలు తీసుకోవాలని బయ్యారం ప్రెస్‌క్లబ్ సభ్యులు శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. బయ్యారం, గార్ల, కురవి మండలాల సరిహద్దుల్లో ప్రవహిస్తున్న పాకాల వాగులో ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేకించి బయ్యారం మండలంలో జరుగుతున్న మట్టి, ఇసుక అక్రమ రవాణాలపై ప్రెస్‌క్లబ్ నిఘా ఉంచి ఆయా ప్రాంతాలను పరిశీలించి సంబందిత శాఖ అధికారులకు జరుగుతున్న అక్రమాలపై



సమాచారం ఇవ్వగా వార్త కథనాల్లో ప్రచురించగా కొంతమంది పనిగట్టుకొని మీడియా ముసుగులో కథనాలు రాసిన వారిపై సోషల్‌మీడియాలో వాస్తవాలను పక్కనపెట్టి వారికి అనుగుణంగా ప్రజలను మభ్యపెట్టేలా పోస్టులు చేసి లేని కుల విద్వేశాలను రెచ్చగొట్టి ప్రెస్‌క్లబ్ సభ్యుల ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు చేసే ప్రయత్నం కొనసాగుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజుల కాలంలో మండల పరిధిలో ఉన్న సొలెంవారి కుంటలో మండల వ్యాప్తంగా ఉన్న చిన్న చెరువులలో, కుంటలలో మట్టిని జెసిబి యంత్రాలతో తరలిస్తూ సొమ్ముచేసుకుంటూ ప్రభుత్వ ఆధాయానికి గండి కొడుతున్న సంఘటనలపై గత నాలుగు రోజులుగా పలు పత్రికల్లో కథనాలు వస్తున్నా అధికారులు స్పందించడం లేదని బయ్యారంకు వచ్చిన కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి, క్లబ్ సభ్యులు పిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మండలంలో మట్టి, ఇసుక మాఫియాపై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు పిసిడబ్ల్యూ రిపోర్టర్ కపిల్, దిశా రిపోర్టర్ ఇంద్రారెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# మాకుల మహాజాతర ప్రారంభం

**-ముస్తాబైన వెంకటేశ్వరస్వామి ఆలయం**
**-పారువేటను తిలకించేందుకు వచ్చిన**
**-ఎమ్మెల్యే రామచంద్రునాయక్, నెహ్రూనాయక్**

మరిపెడ,ఏప్రిల్26,ప్రభాతవార్త: మాకుల మహాజాతర ఘట్టం నేటి నుండి నేటి నుండి ప్రారంభం కానుంది. ప్రతి ఏటా ఈ జాతర చైత్రశుద్ధ ఏకాదశి నుండి మొదలుకొని చైత్ర బహుళ త్రయోదశి వరకు జరుగుతుంది. లోక కళ్యాణానికై మాకుల వెంకటేశ్వరస్వామి దుష్టశక్తులను శిక్షించడానికి శనివారం పారువేటకు వెళ్లారు. ఈ ఘట్టాన్ని తిలకించడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాది భక్తులు తరలివచ్చారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, నెహ్రూనాయక్‌లు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో



మిఠాయిలు కొని తినిపించుకొని సందడి చేశారు. మహాజాతరకు ఆలయ ధర్మకర్తల మండలి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మండుటెండల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు చేశారు. వేంకటేశ్వరస్వామి అశ్వవాహనంపై వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ సాయంత్రం అడవికి పారువేటకు వెళ్లారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు ఎదురేగి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వేలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారిని దర్శించుకొని పక్కనే ఉన్న మారెమ్మతల్లికి జంతుబలి ఇచ్చి బందుమిత్రులకు విందుభోజనాలు ఏర్పాటు చేశారు. సుమారు 60వేల మందికి పైగా వచ్చే జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మరిపెడ సిఐ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పోలీసులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. జాతరకు వచ్చే భక్తులు సమన్వయంతో వ్యవహరించాలని ఆలయ నిర్వహకులు కోరారు. ఈ జాతరలో మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు.

# మణికొండ రఘునందన్‌రావుపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్26,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖలో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్న మణికొండ రఘునందన్‌రావుపై అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్‌లు డిమాండ్



చేశారు. శనివారం స్థానిక ఎమ్మార్వో సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో పది శాఖలకుపై అజమాహిషి చేస్తూ కోట్లలో డబ్బు సంపాదించారన్నారు. వెంటనే అతనిపై అవినీతి అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. భూక్య బాలాజినాయక్, లాల్‌సింగ్, చక్రవర్తి, జైల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

# కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

కురవి,ఏప్రిల్26,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని హర్యాతండాలో సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. సీసీరోడ్డుతో ప్రజల ప్రయాణానికి సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి గోవర్ధన్, మాలోతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందరిమ్మ ఇండ్లలో ఆదివాసీలకు అన్యాయం

బయ్యారం,ఏప్రిల్26,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెంకృష్ణ అన్నారు. శనివారం సంబందిత వినతిపత్రాన్ని ఎంపిడివో విజయలక్ష్మికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలస వచ్చిన వారికి ఇండ్లు ఇవ్వడంతో 5వ షెడ్యూల్‌లో నివసిస్తున్న ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఐదవ షెడ్యూల్ భూభాగంలో నివసించే ఆదివాసిలకే ఇండ్లు ఇవ్వాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేశారన్నారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్లను బయ్యారం మండలం మొత్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకోసం కష్టపడితేనే పదవులు వస్తాయి

బయ్యారం,ఏప్రిల్26,ప్రభాతవార్త: బిజెపి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తేనే పదవులు వాటంతట అవే వస్తాయని మండల బిజెపి ప్రబారి విమల్ జైన్ అన్నారు. శనివారం మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటాలు చేస్తూ మరోవైపు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లిన కార్యకర్తనే పార్టీ ముఖ్య కార్యకర్తగా గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ సూచనల మేరకు మండల కమిటీలో ఖాళిగా ఉన్న పదవులు ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఒక్కొక్క పోస్టుకు 4నుండి6గురు పేర్లు సూచించి పేర్లను నమోదు చేసుకొని బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు అధ్యక్షునికి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యలమంచలి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మోకాళ్ల విశ్వేశ్వరరావు, చంద్రయ్య, క్రాంతి, అక్షయ్, రవిరాథోడ్, రామారావు, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది

**-ధరణి కంటే మెరుగైన చట్టం**

**భూభారతి చట్టం**

**-ఇల్లందు నియోజకవర్గ**

**శాసనసభ్యులు కోరం కనకయ్య**

*గార్ల, ఏప్రిల్26 ప్రభాతవార్త:*




వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చిన నాడే ప్రజలకు మేలు జరుగుతుందని ఇల్లందు నియోజక వర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం-25 అవగాహన సదస్సును శనివారం స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేశారు. ఈఅవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మంచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ధరణి కంటే మెరుగైన చట్టం భూరతి చట్టం అని, భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్తచట్టాలను రూపొందించుకుంటున్నామని సూచించారు. 1971లో ఆర్ఆర్ చట్టం, 2020లో ధరణి చట్టం, ప్రస్తుతం భూభారతి చట్టాని తీసుకవచ్చినట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి భూరికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10లక్షల సాదాబైనామా ధరఖాస్తులను పరిష్కరించడానికి భూభారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని, పార్టు-బి ద్వారా ఇబ్బందులు ఎదుర్కోంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభించిందన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్‌లైన్ మానటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్‌లైన్‌లోనే ధరఖాస్తులు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లోనే స్లాట్‌బుక్ చేసుకొనే వెసులుబాటు ఉండే విధంగా ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టం రూపొందించాలని ఆయన కలెక్టర్‌కు సూచించారు. రైతులకు మెరుగైన సేవలందించే విధంగా రెవిన్యూ సిబ్బంది పనిచేయాలని, ఆదిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. భూభారతి చట్టం అవగాహన సదస్సులో జమ్ము కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో ఉగ్రవాదుల దాడుల్లో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. తొలుత తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి చదివి వినిపించి, భూభారతి చట్టంలోని అంశాలను వివరించి భూభారతి కొత్త ఆర్ఆర్ చట్టం-2025పై అధికారులు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మంచారి నివృత్తి చేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి కావటి రామారావు, తహశీల్దార్ శారధ, ఎంపిడిఓ మంగమ్మ, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్, ఎస్సై రియాజ్‌పాష, మండల అధికారులు, కాంగ్రెస్‌పార్టి జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, పెద్దలు, తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వెంటనే వేయాలి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డిమాండ్**

*దంతాలపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త*

కొనుగోలు కేంద్రాలలో దాన్యం కాంటాలు వెంటనే చేపట్టాలని రోజుల తరబడి కాంటాలు పెట్టకుండా. తేమ పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే దాన్యం కాంటలు వేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు.డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఊడుగుల లింగన్న దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న లు........ డిమాండ్ .చేశారు .ఆనకాలం సీజలో. 50 శాతం మంది రైతులకు. ఇప్పటికీ 500 బోనస్ ప్రభుత్వం వేస్తామన్న బోనస్ ఇప్పటికీ రాలేదన్నారు. యసంగి సీజన్ కైనా పడేవిధంగా చూడాలనీ, రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని.. కనీసం మద్దతు ధర కల్పించాలని అదేవిధంగా ఎం ఎస్ పి. వర్తింపజేయాలని. చెప్పి కొనుగోలు కేంద్రాల పరిశీలనలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను న్యూడెమోక్రసీ బృందం ఆధ్వర్యంలో పరిశీలించమన్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ లింగన్న. దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర .యాకన్నలుమాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం భారీగా వస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నత్త నడకన కొనసాగుతున్నది అన్నారు. ఎండ తీవ్రంగా ఉండడంతో కొనుగోలు కేంద్రాల్లో సరైన వస్తువులు లేక వడదెబ్బతో రైతులు మరణిస్తున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంటు మంచినీటి సౌకర్యం మజ్జిగ లాంటి వసతులు కల్పించాలని, కాంటాలు ఒకటి రెండు కాకుండా నాలుగు ఐదు కాంటాల ను ఏర్పాటు చేసి కాంటాలను వెంటనే వేసి రైతులను ఆదుకోవాలని ధాన్యం తరలించడానికి లారీలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్..చేశారు . ఈ కార్యక్రమంలో. ఐ ఎఫ్ టి యు డివిజన్ కార్యదర్శి ఎస్ కె. సాజన్. ప్రదీప్ రెడ్డి. దాసరి యాకన్న మాసిరెడ్డి వెంకటరెడ్డి కందుకూరి ఉప్పలయ్య శ్రీను జాటోతు సర్వం మందటి సత్యనారాయణ రెడ్డి బండి జ్యోతి లింగన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారినే ఇందిరమ్మ లబ్దిదారులుగా ఎంపిక చేయండి

**-కలెక్టర్ సత్యశారద**

*నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారినే ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. శనివారం కలెక్టర్ పట్టణంలోని 8వ వార్డు, 18వ వార్డులో లబ్ధిదారుల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికే గుర్తించి అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ కమిటి ఆమోదించిన 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి జాగ్రత్తతో జాబితాను పరిశీలన చేయాలన్నారు. ఈ నెల 30 వరకు అర్హుల జాబితాను అందజేయాలని కోరారు.

**-అంగన్‌వాడి సెంటర్‌ల తనిఖీ...:**

జిల్లా కలెక్టర్ సత్యశారద శనివారం మండలంలోని కమలాపురం, దాసరిపల్లి గ్రామాల్లో అంగన్‌వాడి సెంటర్‌లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అంగన్‌వాడి సెంటర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులైన మరుగుదొడ్ల నిర్మాణం మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా 15 అంగన్‌వాడి సెంటర్‌లలో మరమ్మత్తులు, 120 అంగన్‌వాడి సెంటర్‌లలో మరుగుదొడ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి టీచర్లకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. కలెక్టర్‌తో పాటు జడ్పీసీఈవో రామ్‌రెడ్డి, స్థానిక ఆర్డీవో ఉమారాణి, తహసీల్దార్ రాజేష్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## బారాస పార్టీలో చేరికలు

*చిన్నగూడూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త*



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుమ్లాతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బానోత్ శ్రీపాల్, భూక్య బాలు, ఆంగోతు రమేష్, హాము తదితరులు శనివారం ఉగ్గంపల్లిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కొమిరెల్లి, గుగులోతు యాకన్న, నూకల గంగరాజు, బీసు మల్లేషం, బెల్లంకొండ వెంకన్న తదితరులు ఉన్నారు.

## ఛలో వరంగల్ సభకు బారీగా తరలింపు

*ఇనుగుర్తి,ఏప్రిల్ 26, ప్రభాతవార్త*



నేడు వరంగల్‌లో టిఅర్ఎస్ రజితోత్సవ సభకు తమకు కేటాయించిన గ్రామాల్లోని నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను తరలిస్తున్నట్లు మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన టిఅర్ఎస్ నాయకుల,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతు... తనకు ఇంచార్జీ బాద్యతలు అప్పగించిన మండలంలోని చిన్నముప్పారం, లక్ష్మీపురం,పెద్దతండాలలో టిఅర్ఎస్ కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్న బారీ బహిరంగ సభకు వెళ్ళేందుకు విస్తృత ప్రచారం నిర్వహించామని, ఇవలం తమ పరిధిలో 2వందలకు పైగా సభకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లను చేసుకున్నట్లు తెలిపారు.మాజీ సిఎం కేసిఅర్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈసభ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మరెవ్వరు నిర్వహించలేని సభగా నిలువనుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఈనెల 29న రాజ్యాంగ రక్షణ సదస్సు హాజరుకానున్న ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 26*

ఈనెల 29వ తేదీన మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాజ్యాంగ రక్షణ సదస్సుకు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరుకానున్నారని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ మాల మహానాడు అధ్యక్షులు నాగెల్లి సుధీర్ అన్నారు ఈ సందర్భంగా రాజ్యాంగ రక్షణ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శనివారం పలువురు నాయకులతో కలిసి ఆవిష్కరించి సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దార్ల రామ్మూర్తి,బేతమల్ల చంద్రయ్య, పప్పుల వెంకన్న,దార్ల భాస్కర్, చిన్నాల కట్టయ్య,గండు నాగన్న, పింగిలి శ్రీను, మరియు మాల మహానాడు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం అంతర్గత సంక్షోభం తథ్యం

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**ఓరుగల్లుకి ఏం చేసారు అని హనుమకొండ జిల్లాలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ**

**బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి.బిఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, అక్రమాలే బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి.**



*ఏప్రిల్ 26, ప్రభాతవార్త సుబేదారి :*

శనివారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్దయాల్ నగర్లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతి రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షులు సంగ్ర మధు, బీజేపీ వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను మోసం చేసినందుకు కెసిఆర్ ముందు ప్రజలకు క్షమాపణలు చెప్పాలి అని అన్నారు. బిఆర్ఎస్ అంటేనే కుటుంబ పార్టీ.తెలంగాణ రాష్ట్ర సాధన ముద్యమంలో ఎందరో బడుగు, బలహీనవర్గాల వారు,మేధావులు, కవులు కళాకారులు ముందు వరుసలో పని చేస్తే వారి కోసం మీ యొక్క 10 సంవత్సరాల పాలనలో చేసింది ఏమిటి..? ఎంతసేపు మళ్ళీ ఎట్లా అధికారం చెప్పటాలి అనే ఆలోచన తప్ప వేరే ఎం ఉంది..? మేము ఎట్లా మోసం చేసామో కాంగ్రెస్ పార్టీ అలాగే చేసింది. మేము ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదు.. కాంగ్రెస్ పార్టీ కూడా ఇస్తామని ఇవ్వలేదు, రైతులకు రుణమాఫీ చేస్తామని మేము చేయలేదు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా చేయలేదు... మేము వాగ్దానాలు ఇచ్చి ఎలాగైతే చెయ్యలేదో.. కాంగ్రెస్ పార్టీ కూడా చెయ్యాలేదు అందుకే మాకు వాళ్ళకి తేడా లేదు కాబట్టి మరోసారి మాకు అవకాశం వస్తాది అని గుంత కాడి నక్కల ఎదురుసున్నది మీరు అని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పై విమర్శలు గుప్పించారు. మీరు చేసిన అవినీతి అక్రమాలను, లిక్కర్ కుంభకోణం, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు,కాళేశ్వరం, ఈ రేస్ వంటి వాటిలో ఇంకా విచారణ కొనసాగుతూనే ఉంది అని అన్నారు. బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ మహానగరానికి ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ఓరుగల్లు ప్రజలను మోసం చేసిన కెసిఆర్ ఏ ముఖం పెట్టుకొని ఓరుగల్లు కు వస్తున్నావు...? అని విమర్శించారు.వరంగల్ మహానగరానికి ప్రతీ సంవత్సరం 300 కోట్లిచ్చి లొండొండల అభివృద్ధి చేస్తా అంటివి ...ఏమైంది ?2016 మునిసిపల్ ఎన్నికలు దాటడానికి కుర్చీసుకొని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తా దావత్లు చేసుకుందాం అంటివి ... ఏ ఒక్కరికి ఇవ్వకపోతివి.. వరంగల్ మహానగరంలో అప్పుడైన .. ఇప్పుడైయిన అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ సిటీ, హెరిటేజ్ సిటీ, అమృత్ సిటీ, రైల్వే కనెక్టివిటీ, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, సూపర్ స్పెషలిటీ హాస్పిటల్, నేషనల్ హైవేస్ అభివృద్ధి వంటి వాటి తోనే.. 10 సంవత్సరాల నీ పాలనలో ప్రజలకు అప్పుల కుప్పలు పెట్టావు తప్పితే వారి కోసం ఏం ఎలగబెట్టావ్ అని ఈ సభ.. అని అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కేవలం జన్వాడ ఫార్మ్ హౌస్ పై డ్రోన్ ఎగురవేసినందుకే నన్ను అరెస్ట్ చేసారు, కనీసం కుమార్తె పెళ్ళిలో పాల్గొనకుండా నన్ను జైలులో పెట్టారు అని కన్నీరు పెట్టావ్, మరి ఇప్పుడు కెసిఆర్ చేసిన కాళేశ్వరం అవినీతి రిపోర్ట్, ఉన్న ఫోన్ ట్యాపింగ్ నిర్ధారణ ఉన్న కెసిఆర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు... తాను చేసిన అవినీతిలో నీకు ఏమైనా కమిషన్ ముట్టిందా.. దీనిలో ఉన్న మతలబు ఏంటో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు అని అన్నారు. ఇకపోతే 10 సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించింది వదిలేసి రజతోత్సవ సభ పేరుతో అందినకాడికి దోచుకుంటు వాయపాస్తులను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు వసూళ్లకు తెగపడ్డావ్ సిగ్గులేదా..? ఒక్కప్పుడు బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఒక ఫ్లెక్సీ కడితే కనీసం 24 గంటలు కూడా ఉంచకుండా తీసేసేవారు మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని చూస్తే నాలుగైదు రోజులు అవుతున్న అలాగే ఉండడం చేస్తుంటే వీరి మధ్యన ఉన్న దోస్తానా అర్థం అవుతుంది అని అన్నారు.

# హనుమకొండ డిసిసి బ్యాంకు ఆడిటోరియంలో ప్రపంచ పశు వైద్య దినోత్సవ వేడుకలు

*ఏప్రిల్ 26, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

శనివారం తేదీ 26.4.2025 రోజున హనుమకొండ జిల్లా డిసిసి బ్యాంక్ ఆడిటోరియం నందు తెలంగాణ వెటర్నరీ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రపంచ పశు వైద్య దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి శనివారం ప్రపంచ పశు వైద్య దినోత్సవం గా జరుపుకుంటాము సభాధ్యక్షులు వెటర్నరీ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రాము తెలిపారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, హనుమకొండ జిల్లా అధికారి డాక్టర్ విజయభాస్కర్, ములుగు జిల్లా అధికారి డాక్టర్ కొమురయ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ ఎన్నమనేని జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ డి. మురళీధర్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ మూగజీవాలకు సేవనందిస్తున్న పశువైద్యుల సేవలు అమూల్యమైనవని, దేశ జిడిపిలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ పాత్ర ప్రముఖమైనదని కొనియాడారు, పశు వైద్య వృత్తి చేసే వారిది సరైన గుర్తింపు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేస్తూ రియార్గనైజేషన్ చేయడానికి జేఏసీలో పొందుపరుస్తామని చెప్పారు. ఎం.జీ.ఎం దగ్గర ఉన్న వెటర్నరీ అసోసియేషన్ బిల్డింగ్ కు వచ్చిన సమస్యను తీర్చే దిశగా మా వంతు కృషి చేస్తూ మీకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పదవి విరమణ పొందిన పశు వైద్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీ.వీ.ఎ. కోశాధికారి డాక్టర్ బాలాజీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, కృష్ణమూర్తి, ప్రకాష్, శ్రీనివాస్, రవికుమార్, గోపాల్ రావు, వినయ్, రాజేష్, నరేష్, విజయ, నాగమణి, ఊర్మిళ, మాలతి, మరియు ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్లు అలాగే వెటర్నరీ డాక్టర్లు పాల్గొన్నారు.



# వరంగల్ 2 డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

*ఏప్రిల్ 26, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

వరంగల్ 2 డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ డిపో మేనేజర్ వి. జ్యోత్స్న అధ్యక్షతన జరిగింది. డిపోలో అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లను, అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లను డిపో మేనేజర్ అభినందించి వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కండక్టర్ అత్యధిక ఆదాయం కొరకు, డ్రైవర్లు ఇంధన పొదుపు కొరకు కష్టపడి డిపోని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కండక్టర్ ఎస్. ఎం. రెడ్డి మరియు అతని సతీమణి ఎస్. పద్మజ లు వారి తదనంతరం కే ఎం సి వైద్యశాలకు అవయవ శరీరాలను దానం చేసినందుకు డిపో మేనేజర్ వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జ్యోత్స్నా, ప్రశంసా పత్రాలు తీసుకున్న కండక్టర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.








# టిఆర్ఎస్ రజతోత్సవ సభలో ఉద్యమకారుల వైఖరిని కేసీఆర్ ప్రకటించాలి......

**రాస్తారోకో రైల్ రోకో 42 రోజుల సకలజనుల సమ్మెలో పాల్గొని జైళ్ల పాలయ్యాం....**

**ఉమ్మడి జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి....**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో. కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కనకం కుమార్ స్వామి. ఉద్యమకారుల మండల కన్వీనర్నిమ్మల మనోహర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు నేడు 25 ఎన్లల్ల సిల్వర్ జూబ్లీ వేడుకలు జరగబోయే సభ సమావేశంలో టిఆర్ఎస్ కెసిఆర్ ఉద్యమకారుల పట్ల టిఆర్ఎస్ పార్టీ వైఖరిని తెల్పాలని 25 ఏళ్ల నుండి



వెట్టిచాకిరి చేసుకుంటూ పోలీస్ దెబ్బలతో సతమతమై ఆరోగ్యం సహకరించక ఏలాంటి పని చెయ్యక రైల్వే స్టేషన్లో బస్ స్టేషన్ లో బిచ్చం ఎత్తుకొని జీవి స్తున్నామని కెసిఆర్ తమ వైఖరిని ఉద్యమకారులపై ప్రస్తావన తీయాలని ఈ సందర్భంగా అన్నారు కెసిఆర్ ఉద్యమకారులకు రెండున్నర గుంటల భూమితో పాటు 25 వేల రూపాయల పించన్ ఇస్తామని చెప్పి కాలయాపన చేశారని కెసిఆర్ ముఖ్యమంత్రి సమయంలో ఉద్యమకారులను నిర్లక్ష్యానికి గురి చేశారని తమ ఉసురుతాకి గోస తాకి ఫామ్హౌస్ కె పరిమితమయ్యారని రాబోయే రోజుల్లో ఉద్యమకారులకు న్యాయం చేయాలని సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఉద్యమకారుల పై తమ వైఖరిని తెలియజేయాలని ఈ సందర్భంగా మీడియా ద్వారా వారు డిమాండ్ చేశారు ......ఈ సమావేశంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి .మాధసు శ్రీనివాస్ కమలాపూర్ మండల అధ్యక్షులు మోటం సంపత్ మండల అధ్యక్షులు బలేని సంజీవరెడ్డి తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు సదానందం. శ్రీరామ్ శెట్టి శ్రీనివాస్ మ్యాక .శ్రీనివాస్ జూపాక శ్రీనివాస్ పుట్ట ప్రతాప్ మ్యాక అమరేందర్ మేకల రాజయ్య పల్లె రమేష్ పోతర పోయిన వజ్రమ్మ ముదురకోల శాంత పల్లె సమ్మక్క పోతార బోయిన విజ్జమ్మ మొదలగు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల మండల ఫోరం కన్వీనర్ గా నిమ్మల మనోహర్...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల కన్వీనర్ గా నిమ్మల మనోహర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉమ్మడి జిల్లా ఉద్యమకారుల చైర్మన్ కనకం కుమార్ స్వామి ఈ సందర్భంగా అన్నారు ఎన్నికైన నిమ్మల మనోహర్ మాట్లాడుతూ ఉద్యమకారుల పై రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష్య వైఖరి గురి చేస్తున్నారని ఉద్యమ సమయంలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యే ముందు ఎన్నో ప్రకటనలు చేసినప్పటికీ నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించారని ఈ సందర్భంగా అన్నారు ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీని



ఏర్పాటుచేసి తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో బాగస్వాములం అవుతామని ఈ సందర్భంగా అన్నారు ఉద్యమ కారుల కోసం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఉద్యమాలు చేపడదామని కోరికలు నెరవేరు దాకా ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర నిరాహార దీక్ష చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.. నా ఎన్నిక పట్ల సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఈ సందర్భంగా నిమ్మల మనోహర్ అన్నారు..

# భూవివాదాల పరిష్కారానికి భూభారతి చట్టం ఉపయోగపడు తుంది

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-బోర్లగూడెం రైతువేదికలో భూభారతి అవగాహన సదస్సు**




*మహముత్తారం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం మహ ముత్తారం మండలం బోర్లగూడెం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు భూ భారతి చట్టం ద్వారా రికార్డుల నిర్వహణ ఒక్కగా నిర్భహించచడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ కార్డులాగా భూమి కలిగిన ప్రతి రైతుకుభూధార్ కార్డు జారీ చేయనున్నారని తెలిపారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ చేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టు కు వెళ్లాల్సిన అవసరం ఉండేదని, కానీ భూ భారతి చట్టంలో రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత ఉంటుందని వివరించారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందుబాటులో ఉంటాయని, ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణ ఉండటం వల్ల భూ లెక్కలు పక్కాగా అమలు చేయబడతాయని సూచించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ అనిల్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సమావేశం

**-మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్**

*మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్26,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ మాట్లాడుతూ మార్కెట్లో అధనపు షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని అలాగే ఈపివోఎస్ మిషన్లకై తీర్మాణం చేయడం జరిగిందన్నారు. మార్కెట్లో డాటా ఆపరేటర్, సెక్యూరిటి గార్డుల అధనంగా అవసరం





పడుతారని తీర్మాణం చేసినట్లు తెలిపారు. మార్కెట్లో వర్షపునీరు బయటకు వెళ్లడానికి సైడ్‌డ్రైనేజి, ఎల్ఈడి లైటింగ్ సిస్టం ఏర్పాటుకు తీర్మాణం చేశామన్నారు. అదేవిధంగా మార్కెట్లో సీసీకెమెరాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్కెట్కు వచ్చే మహిళలకు ప్రత్యేకంగా మరుగుదొడ్ల ఏర్పాటుకై తీర్మాణం చేశామన్నారు. మార్కెట్కు వచ్చే రైతులకు విశ్రాంతి భవనంతో పాటు మార్కెట్ ఉద్యోగులకు ఆఫీస్ రూంను ఏర్పాటు చేయడంకై తీర్మానించినట్లు తెలిపారు. మార్కెట్లో ఉన్న కమర్శియల్ గదులు గతంలో ట్రేడర్స్ ఆదీనంలో ఉండేవని ఇప్పుడు వాటిని ఖాళీ చేయించి ఓపెన్ టెండర్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మార్కెట్లో చలివేంద్రాలు ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు మార్కెట్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సద్దిమూట పథకం ద్వారా రైతులకు కడుపునిండా భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్కెట్కు వచ్చే రైతులకు తమ సరకులను సకాలంలో విక్రయించుకునే విధంగా ట్రేడర్లకు పలు సూచనలు చేశామన్నారు.

**-వరంగల్ రిజియన్ మార్కెటింగ్ జాయింట్ డైరెక్టర్ వి.శ్రీనివాసులు మాట్లాడుతూ:** మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి నా వంతు కృషిచేస్తున్నానని తెలిపారు. పక్కనే ఉన్న కేసముద్రం మార్కెట్కు దీటుగా మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నడుస్తుందని అన్నారు. ఇక్కడ రైతులు అధికంగా ఉండడంతో మార్కెట్కు మిర్చితో పాటు ఇతర పంట సరకులు అధికంగా వస్తున్నాయని దీనికి తగ్గట్టుగా మార్కెట్లో మరిన్ని ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం మార్కెట్ అంతా కలియతిరిగి పరిశీలించారు. ఈ సమావేశంలో డిడియం పద్మావతి, వైస్‌చైర్మన్ మదన్‌గోపాల్‌లోయ, డైరెక్టర్లు వేంశెట్టి యాకాంబ్రం, జంగాల నర్సింహరావు, దేవిశెట్టి మల్లయ్య, తేజావత్ వెంకన్న, బండి శైలజ, రాములు, కాశీం, వెంకటేశ్వర్లు, నర్సయ్య, బిక్కునాయక్, కందయ్య, కార్యదర్శి షంషీర్, మార్కెట్ సూపర్‌వైజర్ రమేష్, అరుణ్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి సమగ్ర చట్టంపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి జనగాము:*

జనగామ పట్టణం లోని గాయత్రి గార్డెన్ లో భూ భారతి చట్టం పైన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కు ..కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి సదస్సు ను ప్రారంభించారు .ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం మీద రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు .ఆ తర్వాత కొందరు రైతులు తమ సమస్య ల పరిష్కారం గురించి కలెక్టర్ ని అడగగా..భూ భారతి ద్వారా.. వారి వారి సమస్య లను ఎలా పరిష్కరించ వచ్చో కలెక్టర్ వివరించారు .సందేహాల నివృత్తి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం సమగ్ర చట్టమన్నారు. దీని పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.ధరణి చట్టం లో అప్పీల్ వ్యవస్థ లేదని, కోర్ట్ లను ఆశ్రయించాల్సి వచ్చేదని, కానీ భూ భారతి చట్టం లో ఉన్న అప్పీల్ వ్యవస్థ ద్వారా దాదాపు జిల్లా పరిధిలో నే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు.ధరణి లో ప్రతీ దరఖాస్తు కలెక్టర్ ల వద్దకే వచ్చేదని,కానీ భూభారతి ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ వద్దే సమస్య లకు



పరిష్కారం దొరుకుతుందన్నారు.మే చివరి లోగ ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్య లపై ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరిస్తరన్నారు. స్వీకరణ అనంతరం విచారణ జరిపి.. భూ భారతి ద్వారా అట్టి సమస్య లను పరిష్కరిస్తారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ భూముల విచారణ కి సంబందించిరిజిస్ట్రేషన్ డాక్యూమెంట్ లో.. ఆ భూమి వారికి ఎలా వచ్చిందో సంబంధిత వివరాలు,సర్వే మ్యాప్ పొందు పరచడం జరుగుతుందన్నారు.తద్వార భవిష్యత్ లో ఎలాంటి సమస్య లు రావన్నారు .పాస్ బుక్ లో కూడా మ్యాప్ ఉంటుందని, దీని ద్వారా భవిష్యత్ లో ఆ భూమి ని కొనాలన్న.. అమ్మాలన్న చాలా సులభమన్నారు .త్వరలో.. గ్రామ పరిపాలన అధికారి గ్రామాలలో అందు బాటులో ఉంటారని , వారి ద్వారా ప్రతీ భూ సమస్య తమ దృష్టి కి వస్తాయన్నారు.ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కూడా రెవెన్యూ రికార్డ్ లను భద్ర పరుస్తాన్నారు .తెల్ల కాగీతం మీద భూమి కొని రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న సాద బైనామా దరఖాస్తు లకు భూ భారతి ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. వ్యవసాయేతర భూములకు ప్రాపర్టీ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు .దీని వల్ల వారు లోన్ పొందడం, మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు ప్రతిభను దేశం నలుమూలల చాటిన సాయి శివాని

**వరంగల్ లో మెరిసిన ఓ ఆణిముత్యం సాయి శివాని**

**కృషి పట్టుదల ఉంటే చదువుకు పేదరికం అడ్డు కాదు.**

**సాయి శివాని కుటుంబానికి వెల్లివెత్తిన అభినందనలు.**

**ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త :*



కృషి పట్టుదలతో లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేస్తే పేదరికం జయించి లక్ష్యాన్ని సొంతం చేసుకోవచ్చని చారిత్రాత్మక ఓరుగల్లులో ఉదయించిన ఓ ఆణిముత్యం సాయి శివాని ఓరుగల్లు ప్రతిభను దేశం నలుమూలల చాటిందని ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, అన్నారు. శనివారం ఖిలా వరంగల్ మండలం శివానగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయి శివాని యూపీఎస్ ఫలితాల్లో 11వ ర్యాంకు సాధించి వరంగల్ కీర్తిని దేశ నాలుమూలల చాటిందని సమాచారం అందుకున్న ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా బాధ్యులు బిర్రు మహేందర్ మాదిగ బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు లు సాయి శివాని కుటుంబానికి చేరుకొని ఆమెను, ఆమె తల్లిదండ్రు లకు పుష్పగుచ్ఛాలన్నిచ్చి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయి శివాని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి ఎలాంటి శిక్షణ లేకుండా కృషి పట్టుదలతో లక్ష్యసాధనే ధ్యేయంగా నిరంతరం శ్రమించి పేదరికం జయించి భారత దేశంలో నిర్వహించిన యూపీఎస్ లో తన ప్రతిభను చాటి 11వ ర్యాంకు సాధించి వరంగల్ కీర్తిని దేశం నాలుమూలల చాటిందని కొనియాడారు. చారిత్రాత్మక వరంగల్ జిల్లా కవులు కళాకారులు మేధావులు వీర వనితలకు, విప్లవాల వీరులకు జన్మనిచ్చిన పుణ్యభూమిగా, ఉద్యమాల పురిటిగడ్డ పేరుగాంచిన ఓరుగల్లు మహానగరంగా వర్ధిల్లుతున్న నాటి ఏకశిలా నగరం నేడు విరబూసిన విద్యాలయాలకు నిలయంగా మారింది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు గోలి సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప..రమణీయం మిస్ ఇండియా నందిని గుప్తా

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శనివారం మిస్ ఇండియా నందిని గుప్తా సందర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి శివాజీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరావు పుష్పగుచ్చాలు అందజేసి వారికి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు హరిష్ శర్మ, ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ శిల్పకళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. శిల్పకళలు, సరిగమలు, నీటిలో తేలియాడ ఇటుకలు చూసి ఆశ్చర్య పోయారు. అనం తరం మాట్లాడుతూ.. రామప్ప చాలా గొప్పగా ఉందని, మరోసారి రామ ప్పను సందర్శి ంచాలని అన్నారు. వారి వెంట తహసిల్దార్ గిరిబాబు, ఎస్సై సతీష్ టూరిజం, పోలీస్, పురావస్తు, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బందీలు ఉన్నారు.



## ఎల్కతుర్తి సభకు తరలిరండి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

హనుమకొండ జిల్లా ఎలుకతుర్తి వద్ద ఆదివారం నిర్వహించనున్న సభకు మండలం నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ప్రతీ గ్రామానికి బస్సులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. భోజనం, నీటి వసతి ఉంటుందని చెప్పారు. ఎండలు ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటిస్తున్నమన్నారు. ప్రతీ గ్రామం నుండి పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు. పోలాల కోతలను సైతం వాయిదా వేసుకుంటున్నారని చెప్పారు. కార్యకర్తలను ఇంటి నుండి తీసుకెళ్ళి తిరిగి ఇంటికి భద్రంగా తీసుకొచ్చే బాధ్యతను గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు చూసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయిబాలకిషన్ ఇప్పటికే అన్ని గ్రామాల నాయకులకు దిశా నిర్దేశనం చేశారని, తాము కూడా సమయానికి సభకు చేరుకునేలా ప్లానింగ్ చేస్తున్నామన్నారు. ప్రతీ గ్రామంలో పొద్దున నుండే ఫాలోఅప్ చేసి సభకు పెద్ద సంఖ్యలో శ్రేణులను తరలిస్తామన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ పేద ముస్లింలకు వరం.

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరా చారి..**

*మానకొండూర్,, ప్రభాత వార్త:*

బిజెపి పార్టీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వక్ఫ్ చట్ట సవరణ 2025 జన జాగరణ అభియాన్ మండల కార్యాశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, బిజెపి జిల్లా కార్యదర్శి సి.హెచ్ నరసింహ రాజు పాల్గొని మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ముస్లిం వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరేలా చట్ట సవరణ



రూపొందించారని తెలిపారు ఇకనుండి వక్ఫ్ బోర్డు ద్వారా ఎవరైనా భయభ్రాంతులకు గురి చేస్తే కోర్టులకు వెళ్లే విధంగా చట్ట రూపకల్పన చేపట్టారు. వక్ఫ్ ఆస్తులను కేవలం కొన్ని వర్గాలకే లబ్ధి ఉండేదన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిం యేతర సభ్యులను కూడా ఇద్దరు వ్యక్తులను జోడించడం శుభ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ముస్లిం మెప్పు కోసం పని చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మియాపురం లక్ష్మణాచారి, నాయకులు మార్కొండ రమేష్ పటేల్, ఎదులాపురం అశ్విన్ తేజ, పోచంపల్లి శ్రీనివాస్, మీసా రమణయ్య, గాడిచర్ల భూమయ్య, భాషబోయిన ప్రదీప్ యాదవ్, మాచర్ల కోటేశ్వర్, మంద శ్రీనివాస్, రాజగోపాల్ రెడ్డి, పిట్టల అజయ్, తంగళ్ళపల్లి సంపత్, నందగిరి బలరాం, కొండ్ర వరప్రసాద్, వైద వైదిక రావు, పుడిచెర్ల మహేందర్, బండి మహేష్, మాదాసు కుమారస్వామి, కమటం సతీష్, మియాపురం ఫణీంద్ర చారి, వంగల విష్ణు, రమణాచారి, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్ శనివారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో 81మంది లబ్ధిదారులకు సుమారు 21,73,500 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.

## దాతల దాతృత్వం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

బోయినిపల్లి గ్రామంలో పేద కుటుంబం అయిన మ్యాన రమేష్ అనారోగ్యంతో గత వారం రోజులుగా కరీంనగర్ లోని హాస్పిటల్ లో ఐసియు లో చికిత్స పొందుతున్నాడు. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 62 మంది దాతలు రూ. 48,116 వారి కుటుంబానికి హాస్పిటల్లో అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన అందరికి రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజసేవ సంఘం అధ్యక్షులు బిల్లా మల్లేశం, ఉపాధ్యక్షులు భీమనాథుని రమేష్, క్యాషియర్ వాసాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి సిరిపురం ఉపేందర్, కార్యవర్గ సభ్యులు బిల్ల రమేష్, సభ్యులు తడక రామానూజంలు పాల్గొన్నారు. కాగా రమేష్ మాములు పరిస్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు.

## సీఎం గారు.. పార్ట్ టైం అధ్యాపకుల ఆకలి కేకల మొర ఆలకించండి....

*ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 900 మంది పార్ట్ టైం అధ్యాపకులు శనివారం ఆరవ రోజులో భాగంగా కేయూ పరిపాలన భవనం ముందు సీఎం రేవంత్ రెడ్డి గారు పార్ట్ టైం అధ్యాపకుల ఆకలి కేకల మొర ఆలకించండని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ వై. రాంబాబు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టబోయే విశ్వవిద్యాలయాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రిక్రూట్మెంట్లో పార్ట్ టైం అధ్యాపకులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం పార్ట్ టైం ఆధ్యాపకులను విశ్వవిద్యాలయాలలో అబ్జార్బ్షన్ చేయాలని కోరారు. పంజాబ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో తాత్కాలిక అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేసిన జీవో కాపీలను తెప్పించుకొని రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలు పరిశీలించి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్షపతి డాక్టర్ మోహన్ డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ భాగ్యమ్మ డాక్టర్ మయూరి డాక్టర్ మాధవి డాక్టర్ రాజేందర్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ సుధాకర్ డాక్టర్ నాగరాజు డాక్టర్ హరికుమార్ డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ కుమార్ డాక్టర్ సదానందం డాక్టర్ లక్ష్మణ్ డాక్టర్ రమేష్ డాక్టర్ సాయి కృష్ణ డాక్టర్ వినోద డాక్టర్ ఫణీంద్ర డాక్టర్ సద్గుణ డాక్టర్ యశోదర రజిత డాక్టర్ జాస్మిన్ డాక్టర్ దేవేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## కేయు రిజిస్ట్రార్ ఛాంబర్ లో కాంట్రాక్టు అధ్యాపకుల బైటయింపు...

*ఎడ్యుకేషన్ కేయు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని గత ఎనిమిది రోజులుగా నిరసనలు చేపట్టిన ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావడంలో యూనివర్సిటీ అధికారులు మీనమేశాలు వేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేయూ రిజిస్ట్రార్ ఛాంబర్ లో శనివారం కాంట్రాక్ట్ అధ్యాపకులు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేయూ రిజిస్టర్ ఆచార్య రామచంద్రం ప్రతిస్పందిస్తూ మీకు సంబంధించిన సమాచారం అంతా ప్రభుత్వానికి చేరవేస్తున్నామని, త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. సమ్మెకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి విచ్చేసి తన మద్దతును తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించడం న్యాయమైనదేనని, జూనియర్ లెక్చరర్ డిగ్రీ లెక్చరర్ లను రెగ్యులరైజ్ చేసిన మాదిరిగానే మీకు తగిన న్యాయం చేయాల్సిందేనని, రెండు మూడు రోజులలో ప్రభుత్వం దగ్గరికి మీ ప్రతినిధి బృందంను తీసుకుపోయే ప్రయత్నం చేస్తానని హామీ చారు. అదేవిధంగా కాంట్రాక్ట్ అధ్యాపకులు శనివారం ఉదయం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డినీ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని కలిసి తమ సమస్యను వెల్లడి చేసుకోవడం జరిగింది. సీఎం దృష్టికి తీసుకుపోయి మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా . పీ కరుణాకర్ రావు, డా. రంగారెడ్డి, డా. అంజనరావు,డా. శ్రీధర్ కుమార్ లోద్,డా. సాదు రాజేష్, డా. సతీష్, డా. బిక్షపతి, డా. ఒ. రవీందర్, డా. జితేందర్ డా. జూల సత్య, డా. ఆరూరి సూర్యం, డా. సూర్యనారాయణ,డా. స్వామి, డా. చంద్రశేఖర్, డా. నాగయ్య, డా. రఘు వర్ధన్ రెడ్డి, డా. ఫిరోజ్ , డా. మల్లేష్,డా. శ్రీదేవి, డా. కవిత, డా. సరిత, డా సుజాత,రాజేశ్వరి,డా. కల్పన,డా. వాణిశ్రీ, శ్రీజ, దీప్తి,రూమనా అబిద్దీన్, డా. పరినఫాతిమా,సలోని, డా. రేఖ,, డా. రమాదేవి , డా. బ్లేస్సి ప్రియాంక,డా. ప్రసాద్, డా. సంగీత్, దయాకర్, డా. గడ్డం కృష్ణ, డా. సుచరిత పాల్, తూర్పటి వెంకటేష్, కిషన్, డా. సతీష్ కుమార్,డా. రమేష్, డా. రాజు, తరుణ్ పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సామాజిక శాస్త్ర పరిశోధనలు కొనసాగాలి...

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

"పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సామాజిక శాస్త్ర పరిశోధనలు కొనసాగాలి" అని కాకతీయ విశ్వవిద్యాలయ, ప్రభుత్వ పాలన విశ్రాంత విశ్రాంత ఆచార్యులు ఆచార్య . చిన్నాల బలరాములు అన్నారు. కేయూ ప్రభుత్వపాలన మానవ వనరుల విభాగం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో"వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ " ముగింపు కార్యక్రమం లో పాల్గొని ఆచార్య చిన్నాల బలరాములు ఖీరిపోర్ట్ రైటింగ్!! అనే అంశంపై మాట్లాడుతూ అన్ని సమస్యలకు మూల కారణం పేదరికమే అని, ఈ పేదరికమే చుట్టే అన్నిరకాల సామాజిక సమస్యలు ముడిపడివున్నాయని, సామజిక శాస్త్ర పరిశోధకులు క్షేత్రస్థాయిలో పరిశోధన చేసి, పేదరిక మూలకారణాలను వెలికి తీసి, వాటి సమస్యకు సానుకూల పరిష్కార మార్గాలను అన్వేషించాలని. అందుకుగాను పరిశోధకుడు తమ పరిశోధన ఫలితాలను ఒక క్రమ పద్ధతిలో క్రోడీకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా. ఒడ్డేపల్లి మోహన్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



## స్విమ్మింగ్ శిబిరాన్నిసందర్శించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

విద్యతో పాటు విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించి వాటిలో నైపుణ్యం సాధించే విధంగా వనరులను అందజేయాలని తద్వారా వారు విజయాలను సొంతం చేసుకుంటారని విఎన్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత స్విమ్మింగ్ శిబిరాన్ని సందర్శించి నిర్వహిస్తున్న తీరును పర్యవేక్షి ంచారు.ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ క్యాంపులో భాగంగా విద్యార్థులకు స్విమ్మింగ్ లోని వివిధ రకాల పద్ధతులతో పాటు సిమ్మింగ్ చేసే సమయాన పాటించేటువంటి నియమ నిబంధనలను నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ నిపుణులు సూచనలను పాటిస్తూ స్విమ్మింగ్ లో నైపుణ్యం పొందాలని సూచించారు. పలు జాగ్రత్తలను పాటిస్తూ క్రీడా స్ఫూర్తిని పరిరక్షి ంచాలని కోరారు.తల్లిదండ్రులు, విద్యార్థులందరూ విద్యతో పాటు క్రీడల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందుకు ధన్యవాదాలు



## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన జివిఆర్..

*మానకొండూర్,రూరల్, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఊటూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి ఉషాకోయిల లక్ష్మణ్ తల్లి ఉషాకోయిల లచ్చవ్వ ఇటీవల మృతి చెందింది. శనివారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఎడ్ల సుగునాకర్, మాజీ గ్రామ సర్పంచ్ లు ఎనగందుల సుదర్శన్, రామంచ గోపాల్ రెడ్డి, గ్రామ నాయకులు సిరిశెట్టి రాజేందర్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జనరల్... మినరల్!!

**ఆరోగ్యానికి శాపంగా నీటి శుద్ధి కేంద్రాలు !!**

**ఎక్కడా నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్ నిర్వాహకులు!!**

**అనుమతులు లేకుండా 20కి పైగా కొనసాగుతున్న నీటి విక్రయ కేంద్రాలు**

*( పరకాల ప్రభాత వార్త)*

నీటి శుద్ధి కేంద్రాలు పరకాల డివిజన్ లో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరించడంతో ప్రజల ఆరోగ్యాన్ని ఏ మాత్రం లెక్కచేయకుండా కొందరు వ్యాపారులకు కాసులకు కక్కుర్తి పడుతూ పెరికొత్త ఆలోచనలకు తెరలేపుతున్నారు. పరకాల మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకున్నా గతంలో ఒకటే రెండు నీటి శుద్ధి కేంద్రాలను నెలకొల్పి నీటి సరఫరా చేపట్టిన కొందరు వ్యాపారులు ప్రస్తుతం కన్వీనర్ల రూపంలో గల్లీకో నీటి ట్యాంకును ఏర్పాటు చేసి నీటి సరఫరా చేయడంతో పాటు ఆటోల ద్వారా శుభ్రతలేని నీటిని సరఫరా చేస్తున్నారు. వీటిపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించకపోవడంతో పుట్ట గొడుగుల్లా వాటర్ ప్లాంటుకు బోరు మోటర్ కే కనెక్ట్ చేసి ఫిల్టర్ నీరంటూ అమ్ముకాలు జరుపుతున్నారు. ఇంతలా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం.నిబంధనలు భేఖాతరు... వాస్తవానికి నీటి స్వచ్ఛతను కొలిచే టీడీఎస్(టోటల్ డిజాల్వ్ సాలెక్స్) దీని పరిమితి 1000 వరకే. ఇది వాడితే ఆ నీరు విషతుల్యం. ఈ స్థాయి వాటిని నీరు తాగితే మూత్రపిండాలు పాడవడం, జీర్ణవ్యవస్థ దెబ్బతినడం లాంటి ప్రమాదకర అనారోగ్య పరిస్థితులు తలెత్తుతాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ప్రమాదాలకు మూల కారణం నియమ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటవుతున్న నీటిశుద్ధి కేంద్రాలు (ఆక్వోప్లాంట్లు) వాడుక భాషలో చెప్పాలంటే వాటర్ ప్లాంట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా ఈ ప్రైవేటు శుద్ధి కేంద్రాలు సరఫరా చేసే నీటి నాణ్యత పరిశీలించే వ్యవస్థ మాత్రం ఇంకకపోవడం, కనీసం ఆయా ప్రాంతాల్లో నెలకొంటున్న కేంద్రాలలో ఉంటున్న నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షి ంచే స్థానిక సంస్థల అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో చాలా మంది బోరు నీటినేవట్టేసి వినియోగదారులకు అనుమానం రాకుండా మితిమీరిన రసాయనాలకు అనుమానం రాకుండా,మితిమీరిన రసాయనాలు కలుపుడూ అవే మినరల్ వాటర్ అని నమ్మిస్తూ ఇళ్లకు పంపిణీ చేస్తుండడంతో కిడ్నీ సంబంధించిన వ్యాధుల భారిన పడుతున్న అధికారుల్లో మాత్రం చలనం ఉండడం లేదు. ప్రస్తుతం పరకాల పట్టణ కేంద్రంలో దాదాపు 20లకు పైగా నీటి శుద్ధి కేంద్రాలు ఈ రకంగానే నడుస్తున్నా అధికారులు మాత్రం ప్రజల ప్రాణాలకు ఏమైనా మాంకేటి అనే ధోరణిలో ప్రవర్తిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.అసలు ఏం జరుగుతుంది... పరకాల మున్సిపల్ ప్రాంతంతో పాటు ఆయా మండల కేంద్రాలలోను ఎలాంటి అనుమతులు లేకుండానే ఇళ్లలోనే ఆక్వోప్లాంట్లు ఏర్పాటు చేసుకొని నీటిని అమ్ముతున్నారనే విషయం జగమెరిగిన సత్యం. నీటిలో అత్యధికంగా టిపిఎస్ వాడితే అవి తాగడానికి పనికిరావు. కానీ ధనార్జనే ధ్యేయంగా ఆక్వో ప్లాంట్ల యజమానులు విచ్చలవిడిగా బోరు మోటర్లను వేస్తూ రివర్స్ ఆస్మోసిస్ పద్ధతిలో జలాలను శుభ్రపరుస్తూ జనాలకు విక్రయిస్తున్నారు తప్పితే టీడీఎస్ మీద ఉంటుందనే పరీక్షలు చేయాలనేది మాత్రం గాలికి వదిలేస్తున్నారు.ఒక లీటరు నీటిలో 1500 పై చిలుకు టీడీఎస్ ఉంటుంది. దీని శుద్ధి చేయాలంటే అంతకు రెండు రేట్లు నీరు వృధాగా పోతుంది. ప్లాంట్ల నిర్వాహకులు శుద్ధిచేసిన నీటిలో తొలగించిన టీడీఎస్ అయితే ఈ నీటిని భూగర్భంలోకి పంపడం డ్రైనేజీలకు కలవడం ప్రమాదకరం. ఈ వ్యర్థ నీటిని డైలేట్స్ లో కేక్ గా మార్చి పారబోయాలి. ఇలా చేయడానికి ప్లాంట్లు విశాలమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కాని మనం చూస్తున్న ఆక్వోప్లాంట్లు ఇళ్ల మధ్యన ఉంటాయి. అయినా అధికారులు మాత్రం ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించకపోవడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వీటికి తోడు ఎలాగూ అధికారులు మామూళ్లకు మాన్పైపురారు. ఏ నీటిని విక్రయిస్తే ఏంటి అనే ధోరణిలో ట్యాంకులలో రోజుల తరబడి ఉంచిన నీటిని సరఫరా చేస్తూ నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారు.



# పింగిళి మహిళా కళాశాలలో పహెల్గాం మృతులకు అశ్రు నివాళి!

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 26 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండ లో పహెల్గామ్ లో ఉగ్రవాద దాడిలో మరణించిన భారత



పర్యాటకులకు అశ్రునివాళి అర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి సంతాపం ప్రకటించారు. నిరసన వ్యక్తం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కళాశాల ఎన్ సి సి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడిఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లెఫ్ట్ నెన్ట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ ఇటీవల కాశ్మీర్ లోని పాహెల్ గాం లో అమాయకులైన 28 మంది భారత పర్యాటకులను ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా హతమార్చడం హేయమైన చర్య అని ,అత్యంత పాశవిక మైందని దీనిని ముక్తకంఠంతో ఖండిస్తూ మృతులకు నివాళి అర్పిస్తున్నామనీ, మృతుల కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామనీ అన్నారు. ఈ సంఘటనను ఖండిస్తూ కళాశాల అధ్యాపకులు రేణుక,రత్నమాల, ఎన్ సి సి క్యాడెట్లు దీక్షి త, వెంకటలక్ష్మి మ.కృష్ణవేణి ఈ పాశవికమైన చర్యను ఖండిస్తూ ,నిరసన వ్యక్తం చేస్తూమాట్లాడారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి.సుహాసిని,ఎన్ సి సి కేర్ టేకర్ డా. బి.సువర్ణ , ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ డా.సురేశ్ బాబు,అధ్యాపకులు,బోధన, బోధనేతర సిబ్బంది,ఎన్ సి సి కాడెట్లు,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్ కు బుద్ధిచెప్పాలి

**విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ హెచ్చరి**

*పరకాల ఏప్రిల్ 26 (ప్రభాత వార్త)*

దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను కేంద్ర ప్రభుత్వం బుద్ధి చెప్పాలని పరకాల విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు అన్నారు. పహల్గం ఘటనపై విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ పరకాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అంబేద్కర్ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు మీదుగా బస్టాండ్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నుంచి అమర దాము వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బస్టాండ్ చౌరస్తాలో పాకిస్తాన్ ప్రభుత్వానికి సంబంధించిన దిష్టిబొమ్మను హిందువాదులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు పల్నాటి సతీష్ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళిగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్ కు బుద్ధి చెప్పాలని కేంద్ర ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కుహనా సెక్యులర్ వాదులు కళ్ళు తెరిచి నిజమైన టెర్రరిస్టులను గుర్తించాలన్నారు. మృతులకు నివాళ్లు అర్పించి పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. పాకిస్తాన్ కు కేంద్ర ప్రభుత్వం గట్టి బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. మరో వందేళ్ళ ఇక్కడ తిరిగి చూడాలంటేనే భయపడేలా గుణపాఠం నేర్పాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలబడతారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, భవాని కుంకుమేశ్వర స్వామి మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు,విహెచ్పి జిల్లా సహ కారదర్శి గంధ్ర శ్రీనివాస్ రెడ్డి , బజరంగ్దళ్ కార్యదర్శి పేరాల రమేష్, డాక్టర్ రజనీకాంత్, గాజుల నిరంజన్, గణేష్, కొడకండ్ల శ్రీకాంత్, జయంత్ లాల్ , మార్త బిక్షపతి , దార సతీష్ , కానుగుల గోపినాథ్ , తదితరులు పాల్గొన్నారు.



# కర్రెగుట్ట కాల్పులను కేంద్రం వెంటనే నిలిపివేయాలి

**పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్**

*ఏప్రిల్ 26, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ :*

ఛత్తీస్ ఘడ్ తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్ట లో కాల్పులను కేంద్రం ప్రభుత్వం నిలిపి వేయాలి అని పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. పౌర హక్కుల సంఘం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హనుమకొండలోని వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రొఫెసర్ హరగోపాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మధ్య భారతంలో ఆదివాసుల హననాన్ని ఆపాలి అన్నారు.ప్రజాస్వామ్య, రాజ్యాంగం అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి, దేశం లో శాంతి యుత వాతావరణం ఏర్పాటు కు కేంద్రం చర్చలు జరపాలి అన్నారు.విప్లవ పార్టీలు, ప్రభుత్వా ల మధ్య చర్చలు... జరిగితే... అందరికీ ఉపయోగకరం...మావోయిస్టు, కేంద్రం మధ్య జరుగుతున్న పోరాటంలో... ఆదివాసీలు బలి అవుతున్నారు.బ్రిటిష్ కాలం నుంచి మావోయిస్టు పార్టీ ఉన్నది, ఆదివాసి ప్రజలు భయానక వాతావరణం లో ఉన్నారు...స్మశానంలో చర్చలు జరపాలని కేంద్రం అనుకుంటున్నది... పోరాటం చేస్తున్న వారి తో శాంతి చర్చలు జరపాలి, మావోయిస్టు పార్టీ లేఖ లు రాసినప్పటికీ్కి కర్రే గుట్ట ను వేలాది మంది మిలిటరీ పోలీసులతో ముట్టడించడం సరికాదు, యుద్ధం ఆపాలని... సమాజ కోరిక మేరకు కేంద్రం ముందుకు రావాలి అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు.



# గులాబీ జెండాను ఎత్తండి ఎల్కతుర్తి సభకు తరలిరండి

**కుంకుమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ గందే వెంకటేశ్వర్లు**

*పరకాల ఏప్రిల్ 26( ప్రభాత వార్త)*

తెలంగాణ అభివృద్ధిని ఆకాంక్షి ంచే ప్రతి ఒక్కరూ గులాబీ జెండా ఎత్తండి ఎల్కతుర్తి సభకు భారీగా తరలిరండి అంటూ పరకాల శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు గులాబీ జెండా చేతపుని పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండా ఒకటే శ్రీరామరక్ష అని అన్నారు. అందుకుగాను ప్రతి గ్రామ మండల జిల్లాస్థాయి నుంచి పెద్ద ఎత్తున ఆ సభకు



స్వచ్ఛందంగా తరలి వెళ్లడానికి ప్రజలు సిద్ధమయ్యారని చెప్పారు. ఈ సభ దేశంలోనే అతిపెద్ద సభగా నిలవడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇంత పెద్ద సభను నిర్వహించడం పట్ల తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు సొంత ఇంట్లో జరిగే పండుగగా స్వీకరిస్తున్నారని తెలిపారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో సభకు నియోజకవర్గం నుంచి దాదాపు 25వేల మంది ప్రతినిధులు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. అందుకు కావాల్సి న ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలు సభకు వెళ్లేటప్పుడు ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి బయలుదేరాలని పిలుపునిచ్చారు. సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ రజితోత్సవ ఎడ్లబండ్లులు

*భీమదేవరపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త:*

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరుకు టిఆర్ఎస్ రజితోత్సవ ఎడ్ల బండ్లు చేరుకున్నాయి. శనివారం రోజున ఎర్రబెల్లి గ్రామానికి చెందిన రజితోత్సవ ఎర్రబెల్లి ఎడ్లబండ్ల కెసిఆర్ కేటీఆర్ చిత్రపటాలతో అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకొని రజితోత్సవ సభ బయలుదేరాయి. ఈ



కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగ రవీందర్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం ఎర్రబెల్లి మాజీ సర్పంచ్ రాజకుమార్ అప్పని బిక్షపతి మాడుగుల అశోక్ఎర్రోజు వినయ్ గుడి కందుల రాజు తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు